
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

నల్లగొండ

ఆదివారం 20 ఆగస్టు 2017



గిరిని జయించిన గిరిజన పుత్రులు

సండే సెలబ్రిటీ

SUNDAY CELEBRITY

ఒకరిది నాగార్జునసాగర్ మండలం పిల్లిగూడతండా... మరొకరిది డిండి మండలం కొత్తతండా. ఇద్దరూ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న తండా నుంచి వచ్చినవారే... వారిద్దరూ గిరిజనులే... అయితేనేం ఆఫ్రికా ఖండంలోని 19,431 ఫీట్ల ఎత్తయిన కిలిమంజారో పర్వతాన్ని పట్టుదలతో అధిరోహించి శభాష్ అనిపించుకున్నారు. భువనగిరి గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఉంటూ డిగ్రీ చదువుతున్న జిల్లాకు చెందిన విద్యార్థులు పాట్లావత్ అరుణ్‌నాయక్, పొత్లిమా శ్రీకుమార్‌నాయక్ ఈ ఘనత సాధించారు. స్ప్రెడ్‌లో..

పయనమిలా... పదో తరగతి చదువుతున్నప్పుడే డార్జిలింగ్‌లోని 17వేల ఫీట్ల ఎత్తుగల రెనాక్ పర్వతాన్ని అధిరోహించారు. 2017 వేసవిలో 5,670 ఫీట్ల ఎత్తుగల డీ-కేడీ2 పర్వతంపై నెల రోజుల పాటు అడ్వాన్స్ కోర్సు పూర్తి చేశారు. తాజాగా, 15 మందితో కూడిన బృందంతో కలసి ఆగస్టు 14న కిలిమంజారో పర్వత శిఖరానికి చేరుకున్నారు.

చేపా.. చేపా ఎందుకెండావ్!



వెలవెలబోతున్న చెరువులు, కుంటలు

జిల్లాలో సమృద్ధిగా కురవని వర్షాలు

రెండో విడత చేప పిల్లలు వదిలేందుకు ఆటంకాలు

మత్స్యకారుల అభివృద్ధిపై నీలినీడలు

పథకం అమలుకు అడుగడుగునా ఇబ్బందులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

చేపల వేటే జీవనోపాధిగా ఉన్న మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నూరు శాతం రాయితీతో చెరువుల్లో చేప పిల్లలు వదిలేందుకు పథకం రూపొందించగా, నీరు లేక నిరుపయోగంగా మారుతోంది. తొలి దశలో గత ఏడాది చేప పిల్లలు వదిలినప్పటికీ చెరువుల్లో నీరు సమృద్ధిగా లేక అవి ఎదగలేదు. ఈ ఏడాది 5కోట్ల చేప పిల్లలు చెరువుల్లో సాకేందుకు సిద్ధంగా ఉన్నా ప్రస్తుతం నీరు లేక పరిస్థితి తారుమారైంది. ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో పెద్దగా చెరువులు, కుంటలు నిండలేదు. ఉమ్మడి జిల్లాలో 4500 చెరువులు, కుంటలు ఉండగా, అందులో 64 చెరువుల్లోకి మాత్రం నీరొచ్చింది. నల్లగొండ జిల్లాలో 25 చెరువుల్లో మాత్రమే నీరుంది.

7

బ్యాండ్..!



అడ్డగోలు ధరలకు ఎన్‌జే స్టాంపుల విక్రయాలు

ఇష్టారాజ్యంగా స్టాంప్‌వెండర్ల దోపిడీ

పర్యవేక్షణ లోపంతో పలుచోట్ల మోసాలు

పాత బాండ్లకు అడిగినంత ఇవ్వాల్సిందే..

స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో పరిస్థితి ఇదీ..

(నల్లగొండ)

ప్రైవేటు స్టాంప్ వెండర్ల ఇష్టారాజ్యమైంది. నాన్ జ్యుడీషియల్(బాండ్లు) స్టాంపులను అధిక ధరకు విక్రయిస్తూ దోపిడి చేస్తున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారు ఆడిందే ఆటగా మారింది. ఆస్తుల క్రయ, విక్రయదారులు, అగ్రిమెంట్‌దారులతోపాటు అఫిడవిట్, స్కాలర్‌షిప్ డిక్లరేషన్, దస్తావేజులకు ఉపయోగం కోసం వాడే బాండ్ల కోసం స్టాంప్ వెండర్ల వద్దకు వెళ్తే చమురు వదిలించుకోవాల్సి వస్తోంది. వారు ఎంత రేట్లకు విక్రయిస్తున్నారనేది అధికారుల వద్ద రికార్డు లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది.

7

• స్మైల్ ప్లీజ్



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఎస్పీ ప్రకాష్‌రెడ్డి సరదాగా కెమెరా పట్టుకొని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌ను ఇలా క్లిక్ అనిపించారు.

6



హరిత పాఠశాలలు

- మొక్కలు పెంచే విద్యార్థులకు 20 మార్కులు
- పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల భాగస్వామ్యం
- 12 మందితో ట్రీ బ్రిగేడియర్స్ కమిటీ
- ఉమ్మడి జిల్లాలో 4,234 పాఠశాలలు
- 5,18,184 మంది విద్యార్థులు
- 4,91,935 లక్షల మొక్కల పెంపకం లక్ష్యం

8లో





సమ్మె బాటలో..

గ్రామీణ డాక్ సేవక్స్


విధులు నిర్వహిస్తున్న గ్రామీణ డాక్ సేవక్స్

దేవరకొండ టౌన్: దేశంలో తంతి తపాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు భారతదేశంలో తంతి తపాల సేవలు అందుబాటులో లేని గ్రామమే లేదు. అందులో భాగంగా అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్‌లు (జీడీఎస్‌లు) మెరుగైన సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు పొదుపుతోపాటు ఇతర ప్రభుత్వ పథకాలు చేరువ చేయడానికి వీరందిస్తున్న సేవలు అమూల్యమైనవి. అలాంటి అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్‌లు తమ సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని ఆరోపిస్తూ కొన్ని రోజులుగా సమ్మెలు, ధర్నాలు చేస్తున్నారు. ఉద్యోగ విరమణ చేసిన డాక్ సేవక్‌ల జీవితం దుర్భరంగా ఉంటోంది. తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి గ్రామీణ తపాల ఉద్యోగులు ఈనెల 16వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా సమ్మె సైరన్ మోగించారు.

ఏఐజీడీఎస్‌యూ డిమాండ్లు ఇవీ..

తపాలశాఖ ప్రవేశపెట్టిన అనేక పథకాలు, పని విభజన దృష్టిలో ఉంచుకొని భవిష్యత్‌లో ప్రవేశపెట్టే పేమెంట్ బ్యాంక్, కోర్ బ్యాంకింగ్, సొల్యూషన్స్ తదితర సేవల్లో టెక్నాలజీ ఉపయోగించాల్సి ఉన్నందున అధిక వేతనాలు చెల్లించాలి. ఆర్.పి.ఎల్.ఐ గ్రామీణ ఉపాధిహామీ పథకంతోపాటు భవిష్యత్‌లో ప్రవేశపెట్టే పథకాలన్నిటికీ పనిభారాన్ని పరిగణనలోని తీసుకోవాలి.

తపాలశాఖ ఉద్యోగులకు ఎంతశాతం ఇంక్రిమెంట్ మంజూరు చేస్తున్నారో అంతేశాతాన్ని జీడీఎస్‌లకు కూడ వర్తింపచేయాలి. ఈసీ,సీ.ఎల్. ఆఫ్‌లీవు వెటర్నరీలీవ్ మొదలైలవన్నీ జీడీఎస్‌లకు వర్తింపచేయాలి. 2004 జనవరి ఒకటో తేదీ ముందు నియమించిన జీడీఎస్‌లను పింఛన్ అందజేసి 16 1/2 నెలల జీతం గ్రాడ్యుటీ చెల్లించాలి. ఖాళీలుగా ఉన్న పోస్టులను భర్తీ చేసి 25 శాతం జీడీఎస్ ద్వారా పీఏ పరీక్షలు రాయడానికి వయోపరిమితి 40 సంవత్సరాలకు పెంచాలి. జీడీఎస్‌లను సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలి. బలవంతపు టార్గెట్లను రద్దు చేయాలి. ఎస్.ఎస్. మహా దేవయ్య సూచనలు అమలు చేసి తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



జీడీఎస్ కమిటీ రిపోర్టులను అమలు చేయాలి



జీడీఎస్ కమిటీ రిపోర్టులు అమలుచేసి వేతనాలు పెంచాలి. పింఛన్ సౌకర్యాన్ని అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. సమస్యలు పరిష్కరించే వరకు దేశ వ్యాప్తంగా సమ్మె చేస్తాం.

- వి.దామోదర్‌రెడ్డి, తెలంగాణ గ్రామీణ డాక్ సేవక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

జీడీఎస్‌లకు పింఛన్లు మంజూరు చేయాలి



ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం జీడీఎస్‌లను పింఛన్లు మంజూరు చేయాలి. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను పనిచేయించడం, వేధించడం ఆపాలి. జీడీఎస్‌లను మూడు సార్లు బదిలీ సౌకర్యాన్ని కల్పించాలి.

- దామోదర్‌రెడ్డి,డాక్‌సేవక్ డివిజన్ కార్యదర్శి

సీనియారిటీ ప్రకారంగా వేతనాలు పెంచాలి



సీనియారిటి ప్రకారంగా డాక్ సేవక్‌లకు వేతనాలు పెంచి పదోన్నతులు కల్పించాలి. బ్రాంచ్ కార్యాలయాల్లో కౌంటర్స్‌తోపాటు రెండు కుర్చీలు, బల్లలు, అల్మారాలు అందజేయాలి. జీడీఎస్‌లు మృతి చెందితే అంత్యక్రియలకు రూ. 15 వేలు చెల్లించాలి.

- వాసు, డాక్‌సేవక్ సంఘం సభ్యుడు

పల్లెల్లో ప్రతి ఇంటికీ విద్యుత్ సౌకర్యం

-నాయిని రుక్మారెడ్డి, విద్యుత్ డీఈ, దేవరకొండ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



ఆంధ్రజ్యోతి: గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారా?

డీఈ : దీన్‌దయాల్ ఉపాధ్యాయ, గ్రామజ్యోతి యోజన (డీడీయూజీజేవై) పథకం ద్వారా తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 125లకే విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : డీడీయూజీజేవై పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

డీఈ : విద్యుత్ సరఫరా లేనివారు తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు, రూ.125 చెల్లించాలి. మేము విద్యుత్ కనెక్షన్, మీటర్, ఎల్ఈడీ బల్బులు ఉచితంగా అందచేస్తాం.

ఆంధ్రజ్యోతి : దేవరకొండ పట్టణంలో విద్యుత్ సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారు?

డీఈ : దేవరకొండ నగరపంచాయతీకి రూ.6కోట్ల 46లక్షలు ఇంటిగ్రేడెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీం కింద నిధులు మంజూరయ్యాయి. త్వరలో పరిష్కరిస్తాం.

ఆంధ్రజ్యోతి : ఇంటిగ్రేటెడ్ పవర్ డవలప్‌మెంట్ స్కీంతో ఎలాంటి అభివృద్ధి చేపడుతున్నారు?

డీఈ : ఐటీడీఎస్ నిధులతో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం, పాత స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించడం వంటి చర్యలతోపాటు దేవరకొండ పట్టణానికి ఎల్ఈడీ బల్బులతో వెలుగులు అందించనున్నాం.

ఆంధ్రజ్యోతి: డివిజన్‌లో లోవోల్టేజీ సమస్య పరిష్కరించడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

డీఈ : డివిజన్‌లో విద్యుత్ లోవొల్టేజీ సమస్య పరిష్కరించడానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : సిబ్బంది కొరత ఉందా?

డీఈ : డివిజన్‌లోని అన్ని మండలాలలో విద్యుత్ ఏఈలు ఉన్నారు. కొంత సిబ్బంది కొరత ఉంది.

ఆంధ్రజ్యోతి:విద్యుత్ బకాయిల వసూళ్ల మాటేమిటి?

డీఈ : దేవరకొండ డివిజన్‌లో గతనెల రూ.2 కోట్ల 72 లక్షల బకాయిలకుగాను రూ. 2 కోట్ల 39 లక్షల బకాయిలు వసూలు చేశాం. పాత బకాయిలను స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వసూలు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : కొండమల్లేపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తు కేంద్రం పనిచేయడంలేదన్న మాటేమిటి?

ఆంధ్రజ్యోతి : రైతులకు ఎన్ని గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు?

డీఈ : రైతులకు నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. విద్యుత్ కోతలేదు.

- దేవరకొండ

ఆపదలు తొలగించే ఆంజనేయుడు



మన దేవాలయం

మర్రిగూడ: మండలంలోని అంతంపేట గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలోని దేవుడు ఆపదలను తొలగించే దేవుడిగా ప్రసిద్ధి చెందాడు. గ్రామంలో అనారోగ్యానికి గురైనవారు స్వామి వద్ద మొక్కుకుంటే ఉపశమనం కలుగుతుందని గ్రామస్థుల నమ్మకం. భక్తులు ఆంజనేయుడికి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు.

ప్రతీ శనివారం పూజలు



దేవాలయనికి భక్తులు అందించే కానుకలతో ప్రతి శనివారం ఆంజనేయుడికి దూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నాం. స్వామికి నిత్య పూజలు చేసి భక్తులకు ప్రసాదాలు అందజేస్తున్నాం.

- ఐతేరాజు హనుమంతు, పూజారి

చాలీచాలని జీతాలతో విద్యావలంటీర్లు



మర్రిగూడ: ఆదర్శ పాఠశాలల్లో జీవో 14 ప్రకారం విధులు నిర్వహిస్తున్న విద్యావలంటీర్లు చాలీ చాలని జీతాలతో అవస్థలు పడుతున్నారు. రోజుకు 8 నుంచి 10 పీరియడ్లు విద్యార్థులకు బోధన చేస్తున్నప్పటికీ నెలకు రూ.7,500 రూపాయల వేతనమే ఇస్తున్నారు. గురుకులాల్లో ట్యూటర్లకు ఇస్తున్నట్లుగా తమకు నెలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరుతున్నారు. తమ వేతనాలు పెంచకపోవడంతో కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు.

కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలి



ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యావలంటీర్లకు కనీసం వేతనం నెలకు రూ. 18 వేలు అందించాలి. జిల్లాలో 17 ఆదర్శ పాఠశాలల్లో 100 మందికి పైగా పనిచేస్తున్నాం. జీవో 14 ప్రకారం వేతనాలు అందించాలి.

- ఏడుకొండలు, ఆదర్శ పాఠశాలల విద్యావలంటీర్లు జిల్లా ఉపాధ్యక్షుడు

విజిలెన్స్ అధికారుల దాడులు

చండూరు: మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలపై జిల్లా విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఓ ఎరువుల దుకాణంలో అనుమతిలేని 10 జింక్, ఎఫ్-7కు చెందిన 20 బస్తాల ఎరువులను గుర్తించారు. వీటిని సీజ్ చేసి దుకాణదారునిపై కేసు నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీరివెంట ఏవో మల్లేశం ఉన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య


ఆత్మహత్యకు పాల్పడిన చంద్రమౌళి

కొండమల్లేపల్లి: మండలకేంద్రం పాత గ్రామంలో ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ శంకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన జాగటి చంద్రమౌళి (27)కి, చందంపేట మండలం గాగిళ్ళపూర్ గ్రామానికి చెందిన సునితకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. భార్య, భర్తల మధ్య తరచూగా గొడవలు జరిగేవి. ఈ విషయమై గతంలో భార్య సునిత భర్తపై చందంపేట పోలీస్‌స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేసింది. పోలీసులు చంద్రమౌళిని మండలంలింది పెద్ద మనుషుల సమక్షంలో తీర్మాణించారు. కొద్దికాలం మంచిగానే ఉన్న వీరు మూడు రోజుల క్రితం భార్య సునీత పుట్టింటికి వెళ్లింది. కాగా సునీత భర్త చంద్రమౌళికి ఫోన్‌చేసి మళ్లీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పడంతో మనస్తాపానికి గురైన చంద్రమౌళి శుక్రవారం రాత్రి ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

తుంగతుర్తి: విద్యుదాఘాతంతో ఓ మహిళ మృతి చెందింది. ఈ సంఘటన మండల పరిధిలోని బండరామారం గ్రామంలో జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జటంగి ఉప్పమ్మ(43) వ్యవసాయ బావి మోటర్ పైపును పట్టుకోవడంతో దానికి షాక్ రావడంతో అక్కడి కక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

స్నేహితుడి భార్యతో అసభ్యంగా ప్రవర్తించినందుకే..

- ఆటో డ్రైవర్ హత్య ● వీడిన మిస్టరీ
- ఇద్దరి నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన సీఐ బాలగంగిరెడ్డి


కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ బాలగంగిరెడ్డి

నాంపల్లి: స్నేహితుడి భార్యతో అసభ్యంగా ప్రవర్తించినందుకే ఆటో డ్రైవర్ హత్యగావించబడ్డాడని నాంపల్లి సీఐ బాలగంగిరెడ్డి తెలిపారు. ఆటోడ్రైవర్‌ను దారుణంగా హత్య చేసిన ఘటనలో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. శనివారం నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామానికి చెందిన మిడిమలపు మహేందర్‌రెడ్డి(26) ఆటో నడుపుతూ జీవనం కొనసాగించేవాడు. కాగా నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన ముష్టిపల్లి శ్రీను అత్తగారు గ్రామం కూడా శివన్నగూడెం కావడంతో ఇరువురు మిత్రులుగా మెలిగేవారు. ఈ క్రమంలో ఈ నెల 13న కొండమల్లేపల్లిలో కలిసిన వీరువురూ మద్యం తాగి రాత్రి శ్రీను స్వగ్రామమైన ముష్టిపల్లికి చేరుకున్నారు. భోజనాల అనంతరం శ్రీను గ్రామంలో జరుగుతున్న ఓ వివాహ వేడుకకు వెళ్లాడు. తిరిగి ఇంటికి చేరేటప్పటికి మహేందర్‌రెడ్డి భార్యతో అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని గుర్తించిన శ్రీను అతడిని హతమార్చాలని నిర్ణయించుకొని అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అనంతరం అర్ధరాత్రి ఇంటికి చేరుకున్న శ్రీను ఇంట్లో నిద్రిస్తున్న మహేందర్‌రెడ్డి తలపై గొడ్డలితో నరికి హత్య చేశాడు. అనంతరం అదే గ్రామానికి చెందిన తన స్నేహితుడు బుషిపాక వెంకటయ్య సహాయంతో మృతదేహాన్ని మృతుడి ఆటోలోనే నాంపల్లి మండలం తుంగపహాడ్ గ్రామ శివారుకు తరలించారు. ఆటోలో మృతదేహాన్ని ఉంచి రోడ్డు కిందకు తోసేసి, ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం చేసి విఫలమయ్యారు. కాగా శనివారం నిందితులు ఇరువురూ నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. నిందితులను దేవరకొండ కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ యాలాద్రి, ఏఎస్ఐ దేవతరావు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.


హత్యకు ఉపయోగించిన గొడ్డలి

మర్యాల, బొడ్డుగూడెంలో చోరీ

● రూ. లక్ష 15వేల నగదు, బంగారం అపహరణ

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రామంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్యాల గ్రామానికి చెందిన ప్యారారం కృష్ణ శుక్రవారం సాయంత్రం ఇంటికి తాళంవేసి కుటుంబ సమేతంగా చందుపట్ల గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి శనివారం తెల్లవారుజామున ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లో ఉన్న బీరువా తాళం తెరిచి ఉండటంతో చోరీ జరిగిందని నిర్ధారించుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బీరువాలో ఉన్న 55వేల నగదు, తులం న్నర బంగారు చెవి కమ్మలు, 20 తులాల వెండి పట్టుగొలుసులు ఎత్తుకెళ్లారని పోలీసులకు తెలిపాడు. దొంగతనంపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్ తెలిపారు.

అడ్డగూడూరు: మండలంలోని బొడ్డుగూడెం గ్రామంలో పట్టపగలే చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కేసారపు ప్రతాపరెడ్డి దంపతులు ఇంటికి తాళం వేసి వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు. ప్రతాప్‌రెడ్డి మధ్యాహ్నం సమయంలో ఎరువుల కోసం ఇంటికి రాగా తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా గుర్తించాడు. దొంగలు ఇంటి తాళం పగులకొట్టి బీరువాలో దాచిన నాలుగు తులాల బంగారు గొలుసు, మూడు తులాల పుస్తెలతాడు, మరో మూడు తులాల నల్లపూసల గొలుసుతో పాటు రూ.80 వేల నగదు ఎత్తుకెళ్లారని బాధితులు తెలిపారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామన్నపేట సీఐ శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.


కృష్ణ ఇంట్లో దొంగలు తెరిచిన బీరువా

పింఛన్ కోసం వెళ్లి స్పృహ కోల్పోయిన వృద్ధుడు


గాయపడిన హరిశ్చంద్రు

ఆత్మకూర్(ఎస్): పింఛన్ కోసం వెళ్ళి ఓ వృద్ధుడు స్పృహ కోల్పాయి గాయాల పాలయ్యాడు. ఈ సంఘటన మండల పరిధిలోని గట్టికల్లు పిపానాయక్ తండాలో జరిగింది. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం.. పిపానాయక్ తండాకు చెందిన గుగులోతు హరిశ్చంద్రు తండా నుంచి 2కి.మీ.ల దూరం ఉన్న గట్టికల్లుకు పెన్షన్ కోసం వెళ్ళ స్పృహ కోల్పోయాడు. దీంతో అతడికి స్వల్ప గాయాలయ్యాయి. అతడిని స్థానిక ప్రభుత్వ ఆ స్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు మాట్లాడుతూ పోస్టుమ్యాన్ పెన్షన్ పంపిణీని సక్రమంగా చేయటం లేదని ఆరోపించారు. గతంలో పని చేసిన పోస్టుమ్యాన్ వయోవృద్ధులు, వికలాంగులు, నడవలేని వారికోసం గట్టికల్లు నుంచి పెన్షన్లు పంపిణీ చేసేవాడని తెలిపారు. కొత్తగా వచ్చిన పోస్టుమ్యాన్ ఉదయం 6గంటల నుంచి 8గంటల వరకు రెండు గంటలు మాత్రమే పెన్షన్లు పంపిణీ చేసి వెళ్లిపోతున్నాడని ఆరోపించారు. పెన్షన్‌దారులకు పెన్షన్లు ఇవ్వడంలో జాప్యం చేస్తూ పెన్షన్లను స్వప్రయోజనాలకు వాడుకొని నెలచివరలో ఇస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టుమ్యాన్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గుగులోతు రామోజీ చక్రవర్తి, వీరన్న, మంగ్యా, లక్ష్మణ్‌లు ఆరోపించారు.

'సారా రవాణా చేస్తే కఠిన చర్యలు'


సారాను పట్టుకున్న పోలీసులు

హుజూర్‌నగర్: నాటుసారా ను రవాణా చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ కె.శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం పట్టణంలో తిలక్‌నగర్‌లో నాటుసారా అమ్ముతున్న మహిళతో పాటు రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. నాటుసారా తయారీ స్థావరాలపై నిఘా పెట్టామన్నారు. నాటుసారా వల్ల ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాటు సారా తయారీ, రవాణా చేసే వారిపై పీడీ యాక్టులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు శివప్రసాద్, వెంకటేశ్వర్లు, సాగర్, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

ఇసుక డంప్ సీజ్

నాగారం: మండలంలోని వర్ధమానుకోట మదిరె పేరబోయిన గూడెంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను సీజ్ చేసినట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


సీజ్ చేసిన ఇసుక డంప్

ఆంధ్రజ్యోతి
4 మునుగోడు
andhrajyothisnpur@gmail.com
నల్లగొండ ● ఆదివారం 20 ఆగస్టు 2017
మునుగోడు | చండూరు | నాంపల్లి | మర్రిగూడ

అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: నర్సింహ

మర్రిగూడ: అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని జిల్లా టెలీకమ్యూనికేషన్ సభ్యులు లఫంగి నర్సింహ అన్నారు. శనివారం వట్టిపల్లి చౌరస్తాలో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ పథకాలు అమలుపరిచిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తిరిగి టీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆయన చింతకుంట్ల రాంరెడ్డి, మాకం చంద్రశేఖర్, జూనియర్ ఊరె రమేష్, ఇస్తారి, గోపినాయక్, శ్రీనివాసచారి, పగడాల యాదయ్య తదితరులు ఉన్నారు.

నిరుపయోగంగా మునుగోడు బస్టాండ్

- కనీస మౌలిక సౌకర్యాల లేమి
- బస్టాండ్‌కు రాని బస్సులు

మునుగోడు రూరల్: ప్రయాణికుల సౌకర్యార్థం 18సంవత్సరాల క్రితం మునుగోడు మండల కేంద్రంలో మునుగోడు-నల్లగొండ రోడ్డులో బస్టాండ్ నిర్మించారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించక పోవడం,



నిరుపయోగంగా మరుగుదొడ్లు

బస్సుల రాకపోకలు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. బస్టాండ్ నిర్మించిన కొన్ని సంవత్సరాల పాటు బస్సులు సజావుగా బస్టాండ్ వచ్చేవి. కానీ గత కొద్దికాలం నుంచి బస్టాండ్‌లోకి బస్సుల రాకపోకలు లేకపోవడంతో నిరుపయోగంగా మారి బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంటుంది. ప్రయాణి కుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన మూత్రశాలలు, మరుగు దొడ్లు కూడా శిథిలావస్థకు చేరాయి. దీంతో పాటు బస్టాం డ్‌లో కరెంటు సౌకర్యం లేకపోవడంతో రాత్రివేళ్లలో ప్రయాణికులు బస్టాండ్‌లోకి వెళ్లలేని పరిస్థితి. ఇదిలా ఉంటే బస్టాండ్‌లోకి బస్సుల రాకపోకలు లేకపోవడంతో మండల కేంద్రంలో బస్టాండ్ ఉందనేదే ప్రజలు మరచి పోయారు. ఇటీవల బస్టాండ్‌చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కానీ కనీస



మునుగోడు బస్టాండ్

మౌలిక వసతులైన విద్యుత్, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో, బస్టాండ్‌కు బస్సులు వచ్చే విధంగా చర్యలు చేపట్టకపోవడంతో రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన బస్టాండ్ నిరుపయోగంగా ఉంటుంది. ఇప్పటికైనా రోడ్డు రవాణా సంస్థ వారు కనీస సౌకర్యాలు కల్పించి బస్టాండ్‌లోకి బస్సులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బస్టాండ్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలి



బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంటుంది. తక్షణమే మునుగోడుకు వచ్చే ప్రతి బస్సు బస్టాండ్‌కు వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

– సింగం వెంకటరమణ, మునుగోడు

కనీస సౌకర్యాలు కల్పించాలి



బస్టాండ్‌లో శిథిలావస్థకు చేరిన మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి నీటి సౌకర్యం కల్పించాలి. అదే విధంగా రాత్రి వేళ్లలో ప్ర యాణికులు బస్టాండ్‌లో ఉండే విధంగా కరెంటు సౌకర్యం కల్పిం చాలి.

– జిట్టగోని కృష్ణకుమార్, మునుగోడు

ఆలయాల అభివృద్ధికి కృషి చేద్దాం: ఎంపీపీ



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ వెంకన్న

చండూరు: గ్రామాలను, గ్రామ ప్రజలను కాపాడేది గ్రామ దేవతలేనని, అటువంటి దేవతల ఆలయాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఎంపీపీ తోకలి వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కోటమైసమ్మ దేవాలయ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అందరం కలిసికట్టుగా గ్రామ దేవతల ఆలయాల నిర్మాణాలకు కృషి చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలిమికొండ పారిజాతాజనార్దన్, జడ్పీటీసీ అన్నెపర్తి సంతోషశేఖర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్ బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రావిరాల శ్రీనివాసులు, వార్డు సభ్యులు తిరందాసు శ్రీను, ఐతరాజు మల్లేష్, పున్న ధర్మేందర్, దోటి వెంకటేష్ యాదవ్, టీఆర్ఎస్ మండల నాయకుడు గంజి వెంకటేశం పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల అందజేత



విద్యార్థులకు దుస్తులను అందజేస్తున్న దృశ్యం

మునుగోడు రూరల్: మండలంలోని కల్వలపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం ఏకరూప దుస్తులను ఆ గ్రామ సర్పంచ్ పగిడిమర్రి వీరమణెమ్మ, ఎంపీటీసీ సుంకెరబోయిన రాణి రాములు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ దాసరి మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నీల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు



కుర్చీలాట ఆడుతున్న అంగన్‌వాడీ టీచర్లు

మునుగోడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసినందుకు రాష్ట్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు ఎక్సలెన్స్ అవార్డు రావడం పట్ల ఐసీడీఎస్ మునుగోడు సీడీపీవో జరీనాబేగం హర్షం వ్యక్తం చేశారు. శనివారం మునుగోడు ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు వ్యాసరచన, ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టర్‌కు రాష్ట్ర స్థాయిలో అవార్డు రావడాన్ని పురస్కరించుకొని ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

కాంగ్రెస్ నాయకుడు

లింగయ్య మృతి

- పలువురి సంతాపం

మునుగోడు: మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు, జానపద కళాకారుడు కట్లకుంట్ల లింగయ్య(73) శుక్రవారం తెల్లవారు జామున అకస్మాత్తుగా గుండెపోటుకు గురై తీవ్ర అస్వస్థతతో మృతి చెందాడు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు లింగయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడి నాగలక్ష్మి, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, గ్రామ సర్పంచ్ దొడ్డి యాదగిరి, మాజీసర్పంచ్‌లు నిమ్మల జగన్, పద్మస్వామి, భీమగోని నర్సింహ, వివిధ పార్టీలు, యువజన సంఘాల నాయకులు బొడ్డుపల్లి కృష్ణయ్య, మాదగోని దేవలోకం, పోలగోని సైదులు, బొడ్డుపల్లి మల్లేష్, జెల్లల సత్యం, చలిచీమల యాదగిరి, యాదగిరి, అండాలు శంకర్, చలిచీమల శంకర్, మారయ్య, కనకయ్య, మారయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



చండురులో కేక్‌కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

చండూరు: ప్రపంచ 178వ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ మండల కమిటీ అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అనంతరం కమిటీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొడ్డ సతీష్, ఆడెపు పరమేష్ మాట్లాడుతూ ఫొటోగ్రఫీ ప్రపంచ చరిత్రను సజీవంగా నిలుపుతుందన్నారు. మనిషి మరణించినా అతడు తీసిన ఫోటోలు చరిత్రకు సాక్షాలుగా నిలుస్తాయని, అటువంటి వృత్తిలో ఉన్నందుకు మనమందరం గర్వించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె.ఆంజనేయులు, కోశాధికారి ఎ.వంశీ, కె.గంగాధర్, భగవంతం, వెంకటాచారి, రాంబాబు, కోటి, శంకర్, కిరణ్, టి.ఆంజనేయులు, రవీంద్రాచారి, వేణు, నాగబాబు, రమేష, మహేష్, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: ప్రపంచ 178వ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పలువురికి పంచారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ముందుగా ఫొటో తీయడాన్ని కనుగొన్న లూయిస్ బాబ్రో చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో స్థానిక ఫొటోగ్రాఫర్‌ల సంఘం గౌరవ అధ్య క్షుడు పొట్లపల్లి యాదయ్య, అధ్యక్షుడు జాజుల లింగస్వామి, కార్యదర్శి రావిరాల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు మాదగోని సైదులు, కోశాధికారి నూకల లింగస్వామి, పోలగోని విజయ్‌కుమార్, తవిటి సురేష్ కుమార్, కాటం వెంకన్న, నిమ్మల నాగార్జున్, పున్న రాజు, శంకర్, రాజశేఖర్, కృష్ణ, సజ్జల శ్రీశైలం, పోలే భిక్షం, రావుల శ్రీను పాల్గొన్నారు.



మునుగోడులో పండ్లు పంపిణీ చేస్తున్న ఫోటో గ్రాఫర్లు

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15



విద్యార్థులకు కార్డులను అందజేస్తున్న దృశ్యం

ఎంఆర్ టీకాను విధిగా వేయించాలి

మునుగోడు రూరల్: ప్రతి విద్యార్థికి ఎంఆర్ ఆర్‌టీకాను వేయించాలని చొల్లేడు గ్రామ ఎంపీటీసీ బొడ్డ నర్సింహ, సర్పంచ్ ముప్ప రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం చొల్లేడు ప్రాథమిక పాఠశా లలో విద్యార్థులకు అందిస్తున్న మీజిల్స్, రుబెల్ల టీకా కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అనంతరం టీకా వేసిన చిన్నారులకు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ క్రైం : 9542011744
నల్లగొండ టౌన్ : 9441848394
నల్లగొండ అర్బన్ : 9948264839
నల్లగొండ రూరల్ : 9948131477
నల్లగొండ కల్చరల్ : 9989561808
స్టాఫ్ ఫొటోగ్రాఫర్ : 9885651126
రామగిరి : 9848981518

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నెంబరుకు తెలియజేయవచ్చు.
ఫోన్ నెంబరు : 9985411392

పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ అర్బన్: గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని, సమయానుకూలంగా బస్సులను నడపాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఈ నెల 21, 24 తేదీల్లో ఆర్ఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ ఇందూరు సాగర్ అన్నారు. శనివారం ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఎన్జీ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు.


పిచ్చిమొక్కలు తొలగిస్తున్న విద్యార్థినులు

బస్టాండ్‌లో స్వచ్ఛభారత్

నల్లగొండ అర్బన్: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నీలగిరి డిగ్రీ కళాశాల, ఎంజీ యూనివర్సిటీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ బస్టాండ్, జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో, రైల్వే స్టేషన్‌లో విద్యార్థులు శ్రమదానం చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించి మురికి గుంటల్లో మట్టి పోశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్మించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సుమారు 300 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛభారత్‌తో పాల్గొని బస్టాండ్‌లో, ప్రభుత్వాస్పత్రి పరిసరాల్లో సర్కార్ కంపచెట్లు తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.వెంకన్న, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు హతీరాం, అరుణ్, లోకేష్, గౌతమి, శ్రావణి, షణ్ముఖి, శ్రీలత, మౌనిక, నరసింహ పాల్గొన్నారు.

'ఎంఆర్'తో ఆరోగ్య రక్షణ

నల్లగొండ అర్బన్: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎంఆర్ టీకా వేయటం వల్ల బాలబాలికల ఆరోగ్య సంరక్షణకు దోహదపడుతుందని నల్లగొండ పబ్లిక్ స్కూల్ చైర్మన్ జగిని భీమయ్య అన్నారు. శనివారం నల్లగొండ పబ్లిక్ స్కూల్‌లో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అమరేందర్ రావు, నేతి రఘుపతి, డాక్టర్ సంతోష్‌కుమార్‌సాహు, డీఐవో రామకృష్ణ, ఎస్ఎండీ విశ్వజ్యోతి, పాఠశాల ప్రిన్సిపాల్ పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీకి జవసత్వాలు అందిస్తున్న ఛత్రపతి క్లబ్

నల్లగొండ స్పోర్ట్స్: మరుగున పడిపోతున్న కబడ్డీ క్రీడకు ఛత్రపతి క్లబ్ జవసత్వాలు అందిస్తుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఛత్రపతి శివాజీ కబడ్డీ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి ఉన్నత పాఠశాల బాలుర కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలు

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి : కోమటిరెడ్డి


కలెక్టర్, ఎస్పీలను సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్లు

నల్లగొండ టౌన్: ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బండారు గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఫొటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పట్టణంలో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించడమే గాకుండా ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల ద్వారా రూ.5లక్షలు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

టీపీజేఏ ఆధ్వర్యంలో...

ప్రపంచ ఫొటోగ్రఫీ వేడుకలను తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కేక్ కట్‌చేసి ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సింగం వెంకటరమణ, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు దాసరి కిరణ్, టీపీజేఏ ఉపాధ్యక్షుడు కంది వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల విజయ్‌కుమార్, కోశాధికారి ముచ్చర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి నగరి భాస్కర్, ఆకాశ్, కారింగు శ్రీనివాస్, వెంకటేశ్, గోలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు

రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న ఫొటోగ్రాఫర్లు


ఎంపీ కవిత, నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

నల్లగొండ స్పోర్ట్స్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన టీపీజేఏ, ఐఎంపీఆర్ ఫొటో జర్నలిస్టుల పోటీల్లో నల్లగొండకు చెందిన ఫొటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ రాష్ట్ర స్థాయిలో రెండు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నాడు. రవీంద్రభారతిలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ కల్వకుంట్ల కవిత, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టీపీజేఏ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, ఐఎంపీఆర్ నవీన్ మిట్టల్‌లు ఆయనకు రూ.3 వేల నగదు, టీపీజేఏ యూనియన్ నుంచి మరో రూ.3 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు పలువురు ఫొటోగ్రాఫర్లు అభినందనలు తెలిపారు.

నల్లగొండ కల్చరల్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం తరపున జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫొటో గ్రఫీ పోటీల్లో నల్లగొండకు చెందిన ఫొటోజర్నలిస్టు సిహెచ్.నరేందర్‌కు రాష్ట్రస్థాయి ప్రథమ అవార్డు లభించింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఐఅండ్‌పీఆర్ కమిషనర్ నవీన్ మిట్టల్ నుంచి రూ.15వేల నగదు పురస్కారాన్ని అందజేశారు.


రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న శ్రీనివాస్

'ఆరోగ్యలక్ష్మి' మహిళల పాలిట వరం

• సీడీపీవో కృష్ణవేణి


సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో కృష్ణవేణి

నల్లగొండ అర్బన్: ప్రభుత్వం మహిళల సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యలక్ష్మి పథకం ఓ వరం లాంటిదని ఐసీడీఎస్ సీడీపీవో కృష్ణవేణి అన్నారు. ఆరోగ్యలక్ష్మికి ఎక్సలెన్స్ అవార్డు రావటంపై శనివారం ఐసీడీఎస్ కార్యాలయంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్సలెన్స్ అవార్డు రావటం జిల్లాకే గర్వకారణమని, అదే స్ఫూర్తితో ఆరోగ్యలక్ష్మి పథకాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు, మహిళల ఆరోగ్య సంరక్షణ, వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కేంద్రాల నిర్వహణను మరింత మెరుగుపరిచి పిల్లల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. గ్రామంలో పలువురి సలహాలు, సూచనలు తీసుకుని అంగన్‌వాడీ కేంద్రాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు ఆరోగ్యలక్ష్మి పథకంపై వ్యాసరచన, వక్తృత్వ, మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తిరుమలమ్మ, నిర్మల, రోజా, సువర్ణ, సరళ, భారతి, ఉమారాణి, వినోద, సిబ్బంది ప్రవీణ్, సునీల్, మహేష్, సంధ్య, శ్రీలత, హఫీజా తదితరులు పాల్గొన్నారు.


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు

జనవాక్యం...



ప్రమాదకర నాలాలపై అధికారులు స్పందించాలి

• గంగిశెట్టి గోపాల్, స్థానికుడు

పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న నాలాలు అత్యంత ప్రమాదకరంగా మారాయి. రోడ్డు పై నుంచి వెళ్లే వాహనదారులు ఒక్కోసారి ప్రమాదవశాత్తు నాలాలో పడిపోతున్నారు. ప్రమాదకరంగా మారిన ఈ నాలాల పై స్లాబులు వేయాలి. ప్రమాదాల సంఖ్య పెరగకముందే మునిసిపల్ అధికారులు స్పందించి శ్లాబులు వేయించాలి.

• రామగిరి

నీటి సమాచారం

ఉదయం: సావర్కర్ నగర్, శివాజీ నగర్, గాంధీ నగర్, లైన్‌వాడి, తులసి నగర్, గొల్లగూడ, క్రాంతి నగర్, సతీష్ నగర్, కలెక్టర్ ఆఫీస్ ఏరియా, రహమత్ నగర్, ఇంజన్ బావి, శ్రీరాం నగర్ కాలనీ, ఆయేషా కాలనీ, ఎల్లమ్మ దేవాలయ ప్రాంతం.

సాయంత్రం: పోలీస్ హెడ్ క్వార్టర్స్, శివాజీ నగర్, హైదరాబాద్ రోడ్, హౌజింగ్ బోర్డ్ కాలనీ, శ్రీనివాస్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, డీవీకే రోడ్, అసద్ నగర్, లాయాన్స్ నగర్, జీవీ గూడెం రోడ్, వీటీఆర్ కాలనీ, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 40, సొరకాయ 40, బెండకాయ 40, దొండకాయ 30, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 60, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 40, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 25.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684), ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. 08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

నటరాజ్- జయ జానకి నాయక
తిరుమల- ఫిదా
వెంకటేశ్వర- లై
వీపీఎస్- నేనే రాజు నేనే మంత్రి

(రామగిరి)

గణేష్ మండపాలకు అనుమతి తీసుకోవాలి

తిరుమలగిరి(సాగర్): మండల పరిధిలోని గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీస్ శాఖ నుంచి తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ కురుమయ్య తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్, విద్యుత్ శాఖ నుంచి తగిన అనుమతులు తీసుకోవాలని లేకపోతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

డీజే నిర్వాహకుల బైండోవర్

గతంలో ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా డీజే సౌండ్ బాక్స్‌లను తెచ్చిన మండల పరిధిలో ఐదుగురిని స్థానిక పోలీసులు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ ముస్రత్ అలీ ఎదుట బైండోవర్ చేశారు.

వృథాగా పోతున్న కృష్ణా జలాలు


చిన్న వాగు నుంచి ప్రవహిస్తున్న చెరువు నీరు

పెద్దవూర: పెద్దవాగు నుంచి ప్రవహించే వృథా అవుతున్న కృష్ణా జలాలను సద్వినియోగంలోకి తెస్తే వందలాది ఎకరాలు సాగులోకి రానున్నాయి. మండల పరిధిలోని పెద్దవాగు నుంచి నిత్యం వందల క్యూసెక్కుల నీరు వృథాగా పోతున్నాయి. పీఏపల్లి మండలం కోదండాపురం నుంచి హైదరాబాద్‌కు తరలించే త్రాగు నీటి ప్రాజెక్టు నుంచి నిత్యం వేస్ట్ వాటర్ ప్రవహిస్తుంది. కోదండాపురం నుంచి అనుముల మండలం వరకు వాగు నీటితో వేలాది ఎకరాలు పైపులైన్ల ద్వారా నీటిని తీసుకవెళ్తూ బత్తాయి, వరి, దానిమ్మ తోటలు సాగుచేస్తున్నారు. పెద్దవూర సమీపంలోని కత్వ వద్ద చెక్‌డ్యాం నిర్మిస్తే సాగుకు ఉపయోగపడుతుందని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం చెక్‌డ్యాం నిర్మించి కాలువలు తీస్తున్నట్లు హడావిడిచేశారు. ప్రస్తుతం దాని గురించి పట్టించుకునేవారులే రు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వృథా నీటిని వినియోగంలోకి తేవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

వందలాది ఎకరాలు సాగులోకి...



పెద్దవాగు, చిన్న వాగుల నుంచి ప్రవహించే నీళ్లతో చెక్‌డ్యాంలు నిర్మించి వినియోగంలోకి తెస్తే వందల ఎకరాలు సాగులోకి వస్తాయి. మోటార్లు, పైపులైన్ల ద్వారా వాగు నుంచి నీటిని తరలిస్తున్నా నిరంతరం పైపులు పగిలి భారంగా మారుతుంది. ప్రభుత్వం చెక్ డ్యాంలు నిర్మించి రైతులను ఆదుకోవాలి.

-చిరంజీవి, పెద్దవూర

ఇంటర్వ్యూ



మండలవ్యాప్తంగా మూడోవిడత హరితహారం

రఫీకున్నీసా, ఎంపీడీవో

ఆంధ్రజ్యోతి: మండల వ్యాప్తంగా హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు?

ఎంపీడీవో: మూడో విడత హరితహారంలో భాగంగా మండల వ్యాప్తంగా సుమారు 3లక్షల 31వేల మొక్కలు నాటించాం. ఇంకా 2లక్షల 50వేల మొక్కలు నాటడానికి సిద్దంగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఉపాధి హామీ పనులు కల్పించడంలో మండలం స్థానం?

ఎంపీడీవో: ఉపాధిహామీలో కూలీలకు అత్యధికంగా పని కల్పించడంలో జిల్లాలోనే మూడో స్థానంలో ఉన్నాం.

ఆంధ్రజ్యోతి: ఈజీఎస్‌లో పనిచేసిన కూలీలకు వేతనాలు సక్రమంగా అందుతున్నాయా?

ఎంపీడీవో: 3నెలల నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. రాగానే చెల్లిస్తాం.

ఆంధ్రజ్యోతి: మరుగుదొడ్ల బిల్లుల పరిస్థితి?

ఎంపీడీవో: మరుగుదొడ్ల నిర్మాణాలకు ఏడునెలలుగా చెల్లింపులు జరగడంలేదు.

● పెద్దవూర

ఆదర్శ పాఠశాలలో భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

గుర్రంపోడు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వివిధ తరగతుల్లో ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నట్లు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ అపర్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 9వ తరగతిలో 9 సీట్లు, 10వ తరగతిలో 17 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ, ఎంఈసీ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 24వ తేదిలోగా పాఠశాలలో సంప్రదించాలని ఆమె కోరారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలి

పెద్దవూర: విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రమావత్ శోభన్ బాబు శనివారం ఓ ప్రకటనలో కోరారు. విద్యార్థులకు రావల్సిన 418 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట శ్రీకాంత్, హతీరాం, నాగు, మహేష్, రామకృష్ణ తదితరులున్నారు.

సీసీ కెమెరాలు ఉపయోగంలోకి తేవాలి

హాలియా: సీసీ కెమెరాలు ఉపయోగంలోకి తీసుకురావాలని సమాచార హక్కు వికాస్ సమితి నియోజకవర్గ అధ్యక్షుడు కురాకుల రవికుమార్ యాదవ్ ఎస్ఐ సతీష్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదాన సెంటర్లలలో సీసీ కెమెరాలు ఉపయోగంలోకి వస్తే నేరాలు తగ్గుతాయన్నారు. ఆయన వెంట సభ్యులు నాగిరెడ్డి, కంభంపాటి వేణు, భువనేశ్వర్‌కుమార్, సైదులు, మోహన రాజు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ


నోట్ పుస్తకాలు పంపిణి చేస్తున్న దృశ్యం

తిరుమలగిరి(సాగర్) : హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ సంస్థ ఫాక్ట్‌సెట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎల్లాపురం, ఎల్లాపురం తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్ష సామాగ్రి అందజేశారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్ఐ కురుమయ్య నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ సంస్థ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని ఎస్ఐ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొర్రా లలిత, సంస్థ ప్రతినిధి కట్టెబోయిన అనిల్‌కుమార్ యాదవ్, ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, నరేందర్, భీమా, లాలు, గురువయ్య, జానిమియా పాల్గొన్నారు.

మండల బీజేపీ కార్యవర్గం ఎన్నిక

తిరుమలగిరి(సాగర్): తిరిమలగిరి మండలం బీజేపీనూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలో శనివారం ఎన్నుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కంకణాల శ్రీదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడిగా కోట్ల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా వన్నెకంటి డేవిడ్, శ్యాగమ్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఇస్లావత్ పాండునాయక్, రమావత్ జంతిలాల్, కార్యదర్శులుగా జంగాల అనిల్, కనకాల్ రెడ్డి, కత్తి అంజిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జితేందర్‌రెడ్డి, శేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, అనిల్‌కుమార్ ఉన్నారు.

ఐదో రోజుకు చేరిన పోస్టల్ సమ్మె

పెద్దవూర: గ్రామీణ తపాల ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని నిరసిస్తూ చేపట్టిన సమ్మె శనివారం ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగులు మాట్లాడుతూ 7వవేతనకమిటీని ఉద్యోగులకు వెంటనే అమలు చేయాలన్నారు. ఎఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలో కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ జానిమియా, శ్రీనివాస్ రెడ్డి, ఎనివాస్, నరేష్, జగన్, బీక్నా నాయక్ తదితరులున్నారు.


సమ్మె చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

సభను విజయవంతం చేయాలి


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

గుర్రంపోడు : ఈ నెల 23న నల్లగొండలో నిర్వహించే టీమాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని బీసీ సబ్‌ప్లాన్ జిల్లా కమిటీ సభ్యుడు జువ్వాజి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో టీమాస్ ఆవిర్భావ సభ గోడపత్రికను విడుదల చేశారు. స్వాతంత్ర్యం అనంతరం కాలం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్బండ కులాల ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా ఉద్యోగ, ఉపాధిలో వెనుకబడుతున్నారని, ఐక్యంగా ఉద్యమిస్తేనే సామాజిక తెలంగాణ సాధిస్తామని అన్నారు. ఈ సమావేశానికి ప్రజా నాయకులు గద్దర్, కంచె ఐలయ్య, విమలక్క, మేధావులు హజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు రావుల సైదులుగౌడ్, నాగిరెడ్డి, యాలాద్రి, పర్వతాలు, లతీఫ్, కార్తీక్, సత్యనారాయణ, మదార్, నర్సింహా పాల్గొన్నారు.

త్రిపురారం: నల్లగొండలో ఈ నెల 23న జరిగే టీమాస్ అవిర్భావ సభను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ధైద జానకమ్మ, కెవిపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను కోరారు. కార్యక్రమంలో కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ధైదశ్రీను, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఆనంద్, మేరి సంఘం నాయకులు దనంజయ్, గణేష్, గోగుల ఇద్దయ్య, బాబు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు మంగ్తి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

చందాలు వసూలు చేస్తే చర్యలు


మాట్లాడుతున్న ఏఎస్ఐ

నిడమనూరు: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బలవంతంగా చందాలు వసూలు చేస్తే చర్యలు తీ సుకుంటామని స్థానిక ఏఎస్ఐ అంకూరి జయానందం హె చ్చరించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన శాంతి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పం డుగలను సామరస్యంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో డీజేలు వినియోగించడం నిషేదమని, మైకులు పెట్టుకోవడానికి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. గొడవలు చేసేందుకు ప్రయత్నించే వారిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. సమావేశంలో వీపీవో భిక్యానాయక్, హెచ్‌సీలు కోటిసింగ్, రాములునాయక్, సర్పంచ్ రుద్రాక్షి ముత్తయ్య, మంగెనపల్లి వెంకట య్య, పొట్టుముత్తు లక్ష్మయ్య, ఓర్సు లింగయ్య, మస్తాన్‌రావు, శంకర్, ప్రభాకర్, లక్ష్మినారాయణ, సిబ్బంది శ్రీనివాస్, నరెందర్, మురళి పాల్గొన్నారు.

రేపు సోమావతి అమవాస్య

నాగార్జునసాగర్: రేపు సోమవారం 21వ తేది శ్రావణ మాసం, సూర్యగ్రహణం, అమవాస్య, సోమవారం ఈ నాలుగు ఏకంగా ఒకే రోజు రావటం అరుదు. ఈ రోజు శివున్ని పూజించడం, అభిషేకం చేయడం ద్వారా పాపాలు హరించుకపోతాయి.ఈ సోమవారం అమవాస్య రోజును సోమావతి అమావాస్య, పోలాల అమావాస్య అని కూడా అంటారు. ఈ రోజు కోరకు నవగ్రహాలు, సప్తరుషులు, ముక్కోటి దేవతలు ఎదురుచూస్తారని అలాగే ఈరోజు మహాశివరాత్రి కంటే అత్యుత్తమ మైన రోజు అని పురోహితులు చెబుతున్నారు.

ఆరోగ్య లక్ష్మి విజయోత్సవ ర్యాలీ

హాలియా: ఐసీడిఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలో ఆరోగ్యలక్ష్మి విజయోత్సవ ర్యాలీని శనివారం హాలియాలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపివో పద్మావతి మాట్లాడుతూ భవిష్యత్‌లో కూడా ఈ కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకుపొవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మల్లేశ్వరీ, రజనీ, నిర్మల, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్ఐవోఎస్ పరీక్ష

నిడమనూరు: మండలంలోని సాక్షర భారత్ అభ్యాసకులకు ఆదివారం ఎన్ఐవోఎస్(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్స్) పరీక్ష నిర్వహించనున్నట్లు ఎంసీవో బత్తిని రామలింగయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

నేడు టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

హాలియా: అనుముల మండల టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఆదివారం పార్టీ కార్యలయంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కురాకుల వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న నిర్వహించనున్న మంత్రి కార్యక్రమం గురించి చర్చించనున్నట్లు తెలిపారు

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999
ఆగస్టు 5వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: నేనే రాజు నేనే మంత్రి



ఘనంగా పోచమ్మకు బోనాలు

డిండి: మండలకేంద్రంలో పోచమ్మ తల్లికి బోనాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో వచ్చి బొడ్రాయి వద్ద నైవేద్యం సమర్పించారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో శైలేజ్, మంజూల, జహంగీర్, వెంకటయ్య, మూడావత్ రవి, రఘు మారెడ్డి, సతీష్‌రెడ్డి, తిరుపతయ్య, లక్ష్మన్ పాల్గొన్నారు.

దొడ్డు అన్నం.. నీళ్ల చారు..

● కొండమల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అవస్థలు



అన్నం వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకురాలు



అన్నంకోసం క్యూ



దొడ్డు అన్నం చూపుతున్న దృశ్యం



పాఠశాలలో పందుల స్వైరవిహారం

కొండమల్లేపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అది అమలుకు నోచడంలేదు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో దొడ్డు బియ్యం వండడంతో ముద్దలైన భోజనం తినలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొండమల్లేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోనే విద్యార్థుల సంఖ్యాపరంగా ప్రథమస్థానంలో ఉంది. 6వ తరగతి నుంచి 10వ తరగతివరకు దాదాపు 1600మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.., వారానికి మూడు సార్లు గుడ్లు సరఫరా చేస్తామని ప్రభుత్వం చెప్తున్న మాటలు క్షేత్రస్థాయికి చేరడంలేదు. దీనికితోడు పలచని పప్పు, నీళ్లచారుతో అన్నం తినలేని పరిస్థితి నెలకొందని విద్యార్థులు వాపోతున్నారు. వర్షాకాలం సీజన్‌లో ఏజెన్సీలు శుభ్రతను పాటించడంలేదని, దీనికితోడు పాఠశాల ఆవరణలో పందులు సంచరిస్తున్నాయని విద్యార్థులు పేర్కొంటున్నరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మేలు రకం బియ్యం పంపిణీచేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

అన్నం మెత్తగా అవుతోంది



పాఠశాలలో మధ్యాహ్న భోజనం దొడ్డు బియ్యంతో వండుతుండటంతో అన్నం మెత్తగా ముద్దలా అవుతుంది. దీనికితోడు నీళ్లచారుతో తినలేకుండా ఉంది. పప్పుసైతం పలుచగా నీళ్లలాగ ఉంటుంది. నాణ్యమైన భోజనం అందించాలి.

అనూష, 10వ తరగతి విద్యార్థిని

పందులు సంచరిస్తున్నాయి



మధ్యాహ్నం భోజనం సమయంలో పాఠశాల ఆవరణంలో పందులు సంచరిస్తున్నాయి. దీంతో ఇబ్బందులుపడుతున్నాం. మధ్యాహ్న భోజన ఏజెన్సీవారు శుభ్రత పాటించడంలేదు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

గాయత్రి, 10వ తరగతి విద్యార్థిని

25న వినాయక చవితి

దేవరకొండ టౌన్: వినాయక చవితి పండుగను ఈనెల 25న నిర్వహించుకోవాలని దేవరకొండ బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, జయప్రకాష్‌శర్మ తెలిపారు. శనివారం పట్టణంలోని మల్లిఖార్జునస్వామి దేవాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్ 3న నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్యుల కృష్ణమూర్తి, రవిప్రసాద్, సురభి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

చింతపల్లి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని చింతపల్లి బ్లాక్ ఫొటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మండలకేంద్రంలోని రహదారిబంగ్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రఫీ అసోసియేషన్ నాయకులు సందెపట్ల లక్ష్మన్‌సాగర్, పి.రామకృష్ణ, సుధాకర్, శంకర్, పాండు, రాము, శ్రీరాములు, శ్రీనివాస్, గిరి పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

నాలుగో రోజుకు తపాల ఉద్యోగుల సమ్మె



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

దేవరకొండ టౌన్: సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరింది. తపాల ఉద్యోగులు దేవరకొండ తపాల కార్యాలయంనుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తపాల ఉద్యోగులు వి.దామోదర్‌రెడ్డి, ఎల్.దామోదర్‌రెడ్డి, యాదయ్య, రామకృష్ణ, వెంకటయ్య, గిరిప్రసాద్, వీరయ్య, రామచంద్రం, ఈశ్వరయ్య, మల్లేష్, రంజాన్‌అలీ, వెంకటనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు ఆరేకంటి యాదయ్య, పి.జగదీశ్వర్‌లు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని కల్పిస్తూ గ్రామీణ తపాల ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. సమ్మెలో తపాల ఉద్యోగులు ఎల్లంకి వెంకటయ్య, పి.యాదగిరి, జి.ఆంజనేయులు, ఎ. వెంకటయ్య, పాండరి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ

మనోజ్ - నేనేరాజు నేనే మంత్రి

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 15వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు డిండి మండలంలో శనివారం గ్యాస్ సరఫరా చేస్తారు.

టీమాస్ జిల్లా సదస్సును
విజయవంతం చేయాలి

దేవరకొండ టౌన్: తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక సదస్సును విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు నల్ల వెంకటయ్య, కుంటిగోర్ల నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల23న నల్లగొండ జిల్లా కేంద్రంలోని చిన వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్ నిర్వహించే టీమాస్ జిల్లా సదస్సుకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. సమావేశంలో పండ్లగోపి, రహీం, బోడి నాయక్, యేసు, బక్కయ్య, నరేష్, బాలయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే

దేవరకొండ టౌన్: గిరిజన సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే రమావతు రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో గిరిజన భవన నిర్మాణానికి స్థల సేకరణలో పాల్గొని మాట్లాడారు. దేవరకొండ పట్టణంలోని గిరిజన భవనానికి ప్రభుత్వం రూ. కోటి 10లక్షలు మంజూరు చేసిందన్నారు. గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. గిరిజన భవనం పనులను త్వరలో ప్రారంభించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో లింగ్యానాయక్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ నర్సింహ, వీఆర్‌వో సత్తార్ పాల్గొన్నారు.



గిరిజన భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గురుకులాల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నల్లగొండ అర్బన్: గురుకుల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ రీజనల్ కోఆర్డినేటర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ గురుకులాలు సమస్యలతో సతమతమవుతున్నాయని, కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తిరిగి వచ్చేస్తున్నారని అన్నారు.

వరాలిచ్చే బాలత్రిపుర సుందరిదేవి

కోరిన వారికి కొంగుబంగారంగా అమ్మవారు
కొన్ని వందల సంవత్సరాల క్రితం నిలిచిన త్రిపుర సుందరిదేవి
భక్తిశ్రద్ధలతో పూజలు
నేడు తిప్పలమ్మ సేవ

తిపర్తి: మండలకేంద్ర సమీపంలోని తిప్పలమ్మగూడెంలో కొన్ని వందల సంవత్సరాల క్రితం బాలత్రిపుర సుందరి దేవి (తిప్పలమ్మ) దేవత కొలువుదీరింది. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలోని ఓ ఆదివారంలో వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో తిప్పర్తితో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొంటారు. అమ్మవారు ఎంతో మహిమగల వారని, కోరిన కోర్కెలు నెరవేర్చే కల్పవల్లి అని భక్తుల నమ్మకం. పూర్వం ఓ పూజారితో తిప్పలమ్మ అమ్మవారు మాట్లాడారని గ్రామస్థులు చెబుతుంటారు. అంతేకాకుండా తిప్పర్తిలో పూర్వం ఒకప్పుడు చెరువు తెగినప్పుడు అమ్మవారు గ్రామంలోని రెడ్డి కులానికి చెందిన ఒక వ్యక్తికి నిద్రలో చెరువు తెగిన విషయం చెప్పినట్లు, దీంతో ఆయన గ్రామస్థులకు తెలియజేసి ప్రమాదాన్ని అడ్డుకున్నట్లు ప్రచారం ఉంది. అప్పటి నుంచి అమ్మవారికి రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. పూర్వం నుంచి వచ్చిన గుడిస్థానంలో తిప్పలమ్మగూడెంకు చెందిన ప్రస్తుతం బెంగుళూరులో వ్యాపారం చేస్తున్న తండు నర్సింహగౌడ్ తన తండ్రి వెంకటేశంగౌడ్ జ్ఞాపకార్థం 2007లో సుమారు రూ.20 లక్షలతో గుడి పునర్నిర్మాణం, అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన, రోడ్డు పక్కన స్వాగతద్వారాలను నిర్మించారు. సంవత్సరానికి ఒకసారి తిప్పలమ్మ అమ్మవారి ఉత్సవాలు పూర్తయిన తర్వాత గ్రామం అంతటా తిప్పలమ్మ శావ (ఊరేగింపు) నిర్వహిస్తారు. కార్యక్రమానికి ఎంతో విశిష్టత ఉంది. ఊరేగింపు వల్ల గ్రామస్థులు ఎలాంటి ఆర్థిక, ఆరోగ్య సమస్యలు లేకుండా సుఖశాంతులతో సుభిక్షంగా ఉంటారని, పాడిపంటలు అభివృద్ధి చెందుతాయని గ్రామస్థులు నమ్ముతుంటారు. మొదటి రోజు శనివారం ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, మంటపారాధన, అమ్మవారి అభిషేకం, అలంకరణ, చండీయాగం, పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి.





ఆలయం, హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా తిప్పలమ్మ ఉత్సవాలు



నాగరాజు, ఆలయ పూజారి

ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ఆదివారం రోజున త్రిపుర సుందరిదేవి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా అమ్మవారు విరాజిల్లుతుంది. ప్రతి సంవత్సరం ఉత్సవాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుంది. తిప్పలమ్మ శావ వల్ల గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉంటారు.

గణేష్ ఉత్సవాలకు రూ. 25 లక్షలు

ఉత్సవ కమిటీ సమావేశంలో చైర్‌పర్సన్ లక్ష్మి హామీ

రామగిరి: గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, అందుకు కావాల్సిన సదుపాయాలను పురపాలక సంఘం నిధుల నుంచి కేటాయిస్తామని మునిసిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి తెలిపారు. శనివారం స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గతేడాది పురపాలక సంఘం నుంచి కేటాయించిన నిధుల్లో కొన్ని అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయని, ఈ సారి అలా జరగకుండా మునిసిపల్ సిబ్బందితో చేయించాలని కోరారు. కౌన్సిలర్ మిర్యాల యాదగిరి మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద పండుగకు ఒకరోజు ముందుగానే మొరం పోయించాలని సూచించారు. వీధిలైట్లన్నీ సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్సవ కమిటీ చైర్మన్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది మట్టి విగ్రహాలకు ఆదరణ పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించే వారికి బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలకు పురపాలక సంఘం నుంచి మొత్తం రూ.25 లక్షలు కేటాయించడం అభినందనీయమన్నారు. నిమజ్జనం రోజు 14వ మైలురాయి వద్ద నీళ్లు సమృద్ధిగా విడుదలయ్యేలా ఉన్నతాధికారులకు ముందుగానే లేఖ రాయాలని సూచించారు. అనంతరం మునిసిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సమస్యలన్నింటినీ అధికారులు రికార్డు చేశారని, వీటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండపాల వద్ద కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని, దానికి ఉత్సవ కమిటీ సభ్యులు కూడా సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ గాడిపల్లి రాజేందర్‌కుమార్, ఈఈ కందుకూరి వెంకటేశ్వర్లు, డీఈ రాములు, ఏసీపీ ప్రసాదరావు, ఏఈలు ఝాన్సీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లక్ష్మి

ఎన్నికల హామీల అమలులో కేంద్రం విఫలం : సీపీఎం



నిరసన ప్రదర్శనలో పాల్గొన్న సీపీఎం నాయకులు

నల్లగొండ అర్బన్: ఎన్నిక హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులబాధతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు రుణమాఫీ చేయాలని, ఎంఎస్‌పీ ధర ప్రకటించి అమ్ముకోవటానికి రైతుకు హక్కు చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థల కొమ్ముగాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని, గోసంరక్షణ పేరుతో జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ వివిధ వర్గాల ప్రజలపై మోపబడుతున్న పెనుభారాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దండెంపల్లి సత్తయ్య, సయ్యద్ హాషం, ఊట్కూరు నారాయణరెడ్డి, ఎండి సలీం, పాలడుగు ప్రభావతి, నర్సిరెడ్డి, సరోజ, నరసింహ, మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

తిపర్తి: గణేష్ ఉత్సవాలను మండలంలో ప్రశాంతంగా నిర్వహిం చుకోవాలని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక మండపాల వద్ద ప్రతి రోజు తప్పకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా వలంటీర్లను నియమించుకోవాలన్నారు.

సబ్‌ప్లాన్ నిధులను
దళితవాడల్లోనే ఖర్చుచేయాలి



ఆందోళన చేస్తున్న నాయకులు

రామగిరి: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దళిత వాడల్లోనే ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం ఆ సం ఘం ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయ ప్రధాన ద్వారం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు కౌన్సిలర్లు ఎ స్సీ, ఎస్టీ నిధుల ఖర్చుపై డీసెంట్ నోట్ ఇచ్చి దళితుల కాలనీలు అభివృద్ధి కాకుండా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మునిసిపాలిటీకి విడుదలైన రూ.7కోట్ల నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ అభివృద్ధి పనులకు సంబంధించి 15 శాతం దళిత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పందుల విజయ్, గాదె నరసింహ, ప్రభావతి, రవీందర్, అంజయ్య, సైదులు, పద్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

సమాచారం

ఎంకేవీ పాఠశాలలో కంటి పరీక్షలు

నల్లగొండ అర్బన్: పట్టణంలోని మూడో వార్డులోని మిర్యాల కమలమ్మ వెంకటేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఎస్పీటీ ప్లాటినమ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ప్రముఖ కంటి వైద్యనిపుణుడు పుల్లారావు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోళ్లను సిఫారస్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎండి రఫీక్అహ్మద్, జె.యాకయ్య, పి.ఏడుకొండలు, జి.మరియమ్మ, సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

చక్రపాణిని తొలగించాలి

నల్లగొండ అర్బన్: టీఎస్‌పీఎస్సీ వరుస వైఫల్యాలకు కారణమైన ఘంటా చక్రపాణిని పదవి నుంచి తొలగించాలని ఏబీవీపీ నాయకుడు కారంపూడి సాయి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ ఏర్పడిన నాటి నుంచి ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా సక్రమంగా నిర్వహించలేదని విమర్శించారు.

బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా ప్రవీణ్

రామగిరి: తెలంగాణ బీసీ యువజన సంఘం నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన కర్నాటి ప్రవీణ్‌గౌడ్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రవీణ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దీపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు బీసీ యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాకునూరి రామకృష్ణగౌడ్, మచ్చ రాకేష్, రాంప్రసాద్, సాయి, ధనుష్, సాయి, కృష్ణ పాల్గొన్నారు.

సెల్‌టవర్ ఏర్పాటును నిలిపివేయాలి

రామగిరి: పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సెల్‌టవర్ ఏర్పాటును నిలిపివేయాలని కోరుతూ టీఆర్ఎస్ నాయకుడు కేసాని వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మునిసిపల్ చైర్‌పర్సన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆనంద్‌కుమార్, రమేష్, రఘుకుమార్ తదితరులు ఉన్నారు.

ఘనంగా సహస్ర చంద్రదర్శన మహోత్సవం

నల్లగొండ కల్చరల్: జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని కుశలయ్య-సక్కుబాయి దంపతుల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని పూజిత అపార్ట్‌మెంట్‌లో గల స్వగృహంలో సహస్ర చంద్రదర్శన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పండితులు దేవులపల్లి నాగరాజుశర్మ బృందంతో మహోత్సవాన్ని, లక్ష్మీనారాయణ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వారిని ఆశీసునులను చేసి శాస్త్రోక్తంగా మంత్రోత్సవాల మధ్య పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు, బంధువులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, అపార్ట్‌మెంట్‌లో ఉన్న పండితులు పాల్గొన్నారు. ఆదివారం స్థానిక లక్ష్మిగార్డెన్స్ జగిని కుశలయ్య-సక్కుబాయమ్మల షష్టిపూర్తి మహోత్సవం జరగనుంది.

ఆంధ్రజ్యోతి
jyothimiryalguda
@gmail.com
5 మిర్యాలగూడ
నల్లగొండ ● ఆదివారం 20 ఆగస్టు 2017
మిర్యాలగూడ | వేములపల్లి | దామరచర్ల | అడవిదేవులపల్లి

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్దునాయక్ డిమాండ్ చేశారు. స్థానికంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు సకాలంలో ఉపకార వేతనాలు అందించక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటర్, డిగ్రీ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులు కళాశాలలో ఫీజు బకాయిలు ఉండటంతో సర్టిఫికేట్లు ఇచ్చేందుకు యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని అన్నారు. ఆయన వెంట విద్యార్థి సంఘం నాయకులు శివనాయక్, రమేష్, కిరణ్‌కుమార్, సంతోష్, నాగు నాయక్ ఉన్నారు.

ఇంటర్వ్యూ



దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

వెంకటరమణ, మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆంధ్రజ్యోతి : పారిశుధ్య మెరుగుదలకు ఎలాంటి తీసుకుంటున్నారు?

శానిటరీ ఇన్‌స్పెక్టర్ : పట్టణ వీధుల్లో ఆటో ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాం. తడి, పొడి చెత్తలను విడివిడిగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య?

శానిటరీ ఇన్‌స్పెక్టర్: పారిశుధ్యవిభాగంలో 54మంది శాశ్వతకార్మికులతోపాటు 250మంది కాంట్రాక్టు కార్మికులు సేవలందిస్తున్నారు. పట్టణాన్ని చెత్త రహితంగా మార్చేందుకు మరి కొందమంది సిబ్బందిని నియమించేందుకు కౌన్సిల్‌లో ప్రతిపాదనలు పంపాం.

ఆంధ్రజ్యోతి : పట్టణంలో దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

శానిటరీ ఇన్‌స్పెక్టర్ : దోమల నివారణకు పట్టణంలోని అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేస్తున్నాం. కార్యాలయంలో ప్రస్తుతం నాలుగు ఫాగింగ్ మిషన్లు ఉండగా అదనపు ఫాగింగ్ మిషన్లను తెప్పిస్తున్నాం.

● మిర్యాలగూడ టౌన్

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.60, వంకాయ 30, పచ్చిమిర్చి 44, బెండ 24, దొండ 24, దోసకాయ30, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ26, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	జయ జానకి నాయక
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు నేనేమంత్రి

● మిర్యాలగూడ టౌన్

కొత్తవార్డుల్లో కానరాని అభివృద్ధి

● కొరవడిన కనీస సౌకర్యాలు ● ప్రజలకు తప్పని అవస్థలు



అభివృద్ధికి నోచని కాలనీలోని ప్రధాన రహదారి

మిర్యాలగూడ టౌన్ : వార్డుల పునర్విభజనలో భాగంగా పట్టణ పరిధిలో కొత్తగా కలిసిన వార్డుల్లో నేటికీ అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదు. పట్టణ పరిధి పెరగడంతో నందీపహడ్, బాదలాపురం, ఎఫ్‌సీఐ కాలనీ, రవీంద్రానగర్, ఇందిరమ్మ కాలనీల్లో కొంతభాగం, గణేష్‌నగర్‌లను పట్టణంలో విలీనం చేశారు. అయితే పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు గడిచినా ఆయా వార్డుల్లో పనులు ఆరంభించలేదని, కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నామనీ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యాడని ప్రజలు వాపోతున్నారు. దీంతో కాలనీల్లో ఇంకా కంపచెట్లు, అపరిశుభ్ర వాతావరణంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునిసిపాలిటీలో విలీనమైతే ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఆశపడ్డామని, కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నామని అధికారుల పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకవర్గం ఈ వార్డుల్లో పర్యటించి అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.



బురదమయంగా మారిన రహదారులు

కేటాయించిన నిధులు ఖర్చు చేయడం లేదు



పట్టణంలో విలీనమైన వార్డుల్లో కనీస సౌకర్యాలు లేవు. కొత్తవార్డులను అన్నిరకాలుగా అభివృద్ధి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కెటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేయడం లేదు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. డ్రైనేజీ కాల్వలు లేక మురుగునీరు వీధులలో ప్రవహిస్తోంది.

- దొడ్లపాటి కార్తీక్‌రెడ్డి, 36వ వార్డు

బాలల హక్కులను పరిరక్షించాలి: జడ్జి శోభారాణి

మిర్యాలగూడ అర్బన్ : రాజ్యాంగం ద్వారా బాలలకు కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని మునిసిఫ్‌కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి అన్నారు. మండల న్యాయసేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వం ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాజ్యాంగం ద్వారా బాలలకు కల్పించబడ్డ బాలల హక్కులు, విధుల గురించి వివరించి వారు స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే చట్టపరంగా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. కుటుంబ, ఆర్థికసంబంధమైన సమస్యలను పరిష్కరించుకునేందుకు న్యాయసేవాసంస్థలను సంప్రదించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అడ్వకేట్లు లింగంపల్లి శ్రీనివాస్, ఎల్. అంజయ్య, డాక్టర్ సీహెచ్. మల్లిఖార్జున్, పరుశురాములు, శ్రీనివాస్, మెహరున్నీసా, భవనారుషి, ప్రతాప్‌రాజు, అశోక్, రూప, విజయ, జరీనాబేగం, గోపికృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి శోభారాణి

టీమాస్ సభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 23న నల్లగొండలోని చిన్నవెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగే తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీమాస్) ఆవిర్భావ సభను నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పట్టణాభివృద్ధి కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డబ్బీకార్ మల్లేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రెమడాల పరుశురాములు కోరారు. శనివారం స్థానిక సుందరయ్యపార్కులో ఆవిర్భావ సభపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రతేకరాష్ట్రావిర్భావం జరిగి టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనుసరిస్తున్న విధానాలను ప్రతిఘటించేందుకు ఐక్యతారాగం వినిపించాలని కోరారు. ఆవిర్భావ సభకు ముఖ్యఅతిథులుగా ప్రజా గాయకుడు గద్దర్, తెలంగాణ మేధావులఫోరం రాష్ట్రకన్వీనర్ విశ్వేశ్వర్‌రావు, టీమాస్ రాష్ట్రనాయకులు విమలక్క, జెబి రాజు, కోట్యానాయక్, జాన్‌వెస్లీ, ఎల్. యల్లయ్య, సైకిబాబా, బాలకృష్ణలు హాజరవుతున్నాట్లు తెలిపారు. కార్యక్రమంలో దళితసంఘాల సమన్వయకర్త జె.రాజు, హరిజన వాడల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, గీతకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, మైనార్టీ నాయకులు మహ్మద్‌బిన్ సయ్యద్, ఘని, పాండు, వహీద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్, రవినాయక్, మంగ్తానాయక్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

'ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలి'

మిర్యాలగూడ రూరల్: గురుకుల విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని గిరిజన గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ వై. నాగేశ్వరరావు అన్నారు. అవంతిపురంలో శనివారం ఏర్పాటు చేసిన జోన్‌లెవెల్ సూపర్ స్టూడెంట్స్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గురుకుల పాఠశాలలో విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక నైపుణ్యాలు పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. రెండు రోజులనుంచి ఖమ్మం, నల్లగొండ విద్యార్థులతో నిర్వహించిన సూపర్‌స్టూడెంట్స్ ప్రత్యేక తరగతుల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. జోన్‌లెవెల్‌లో సీనియర్స్ విభాగంలో బి. నిరోశ (సుద్దిమల్ల), కిరణ్(కిన్నెరసాని), సరిత (దామరచర్ల), నైన(భద్రాచలం) జూనియర్స్ విభాగంలో కోటేశ్వరరావు (మిర్యాలగూడ), ఐశ్వర్య(దామరచర్ల), రాజేంద్రప్రసాద్(ఖమ్మం) నిఖిల్(మిర్యాలగూడ)విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. సూపర్‌సూడెంట్స్ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులందరికి ధ్రువీకరణ పత్రాలందించి అభినందించారు. కార్యక్రమంలో డీసీవో కరుణాకర్, వైస్‌ప్రిన్సిపాల్ అజయ్ కుమార్, ప్రిన్సిపాల్‌లు కంచెర్ల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

'దిమాఖ్ ఖరాబ్' పుస్తకావిష్కరణ నేడు

మిర్యాలగూడ : 'దిమాఖ్ ఖరాబ్' పుస్తక ఆవిష్కరించేందుకు ప్రజా కవి గోరేటి వెంకన్న, ఎడిటర్ కట్టా శేఖర్‌రెడ్డి, మానవహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారావు హాజరవుతున్న పుస్తక రచయిత మోహన్ రుషి శనివారం తెలిపారు. ఎన్నెస్పీ క్యాంపులోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో నిర్వహించే పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. వారితోపాటు అంబటి సురేంద్రరాజు, సంగిశెట్టి శ్రీనివాస్, రవీందర్, పాండురంగారావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొంటారన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల్లోని కవులు, కళాకారులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రేపు శివాలయంలో వరుణయాగం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని మెయిన్‌బజార్‌లోని భ్రమరాంబదేవి సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో రేపు సహస్రఘటాభిషేకం (వరుణయాగం) నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ చైర్మన్ బండారు కుశలయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా దేవాలయంలో విరాఠపర్వం, రద్రహోమం, రుద్రాభిషేక పూజలను వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ నిర్వహించడం జరుగుతుందన్నారు.

శనిత్రయోదశి పూజలు

అడవిదేవులపల్లి(దామరచర్ల) : మండలకేంద్రంలో కొలువైన బౌద్ధమాలయాల సముదాయంలో శనివారం శనిత్రయోదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు యెడవల్లి రఘురామశర్మ, అనంతకృష్ణశర్మ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

మిర్యాలగూడ అర్బన్ : జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రానిక్, ప్రింట్‌మీడియా జర్నలిస్టులు కోరారు. 99 ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రతినిధి వెంకట్‌రెడ్డిపై నల్లగొండలో జరిగిన దాడిని జర్నలిస్టులు ఖండించారు. నల్లగొండ మునిసిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై న్యూస్ కవరేజీ ఇచ్చిన జర్నలిస్టుపై కక్షసాధింపు చర్యలో భాగంగా మునిసిపల్ వైస్‌చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి దాడికి పాల్పడడం అప్రజాస్వామిక చర్య అన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో బి. కిషన్‌రావుకు వినతి పత్రం అందజేశారు.



ఆర్డీవోకు వినతిపత్రం అంజేస్తున్న జర్నలిస్టులు

ఉపాధి పనులను పరిశీలించిన జాతీయ బృందం

● పథకం పనితీరుపై సంతృప్తి

మర్రిగూడ: జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఈ ఏడాది రూ.15.51 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎన్‌ఆర్‌ఈజీఎస్ జాతీయ బృందం పరిశీలించింది. శనివారం మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి, బట్లపల్లి గ్రామాల్లో పర్యటించారు. అంతకుముందు బృందం ఎస్‌కె.జైన్ ఆధ్వర్యంలో వివిధ పనులపై చేపట్టిన వివరాల రికార్డులను ఎంపీడీవో కార్యాలయంలో పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 14-15 ఆర్థిక సంవత్సరంలో వట్టిపల్లి, బట్లపల్లి గ్రామాల్లో చేపట్టిన ల్యాండ్ డెవెలప్‌మెంట్ ఆర్టీకల్చర్ పనులను పరిశీలించారు. వట్టిపల్లి గ్రామానికి చెందిన ఫాతిమా అనే రైతు ఉపాధి హామీ పథకం ద్వారా పెంచుతున్న నిమ్మతోటను పరిశీలించారు. అదే విధంగా బట్లపల్లి గ్రామానికి చెందిన బడేడి రామస్వామి అనే రైతు బీడు భూమిని ఈ పథకం ద్వారా అభివృద్ధి పనులు చేసుకొని పత్తి సాగు చేశారు. అదేవిధంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టకున్న యాదయ్య అనే లబ్ధిదారుడి ఇంటిని పరిశీలించారు.

అనంతరం రైతులకు ఈ ఈజీఎస్ ద్వారా ఎలాంటి మేలు జరుగుతుందని, ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రభు త్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా 2016-17 సంవత్సరానివట్టిపల్లి, బట్లపల్లి గ్రామాల్లో రూ. 65.83 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి మంజూరైన నిధులతో రైతులు, వివిధ లబ్ధిదారులు అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ పథకంపై చేపట్టిన అభివృద్ధి పనులపై నివేదికలను ఉన్నతాధికారులకు అందజేశారు. వారివెంట ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణశర్మ, ఏపీవో బూతం రామచంద్రయ్య, భాస్కర్, నర్సింహ, పలువురు ఈజీఎస్ అధికారులు ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు



పత్తిసాగును పరిశీలిస్తున్న జాతీయ బృందం సభ్యులు

ఎట్టకేలకు శివన్నగూడ పాఠశాలకు కృష్ణానీటి సరఫరా

మర్రిగూడ: శివన్నగూడ ప్రాథమిక పాఠశాలకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎట్టకేలకు కృష్ణా నీటిని శుక్రవారం సరఫరా చేశారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురించిన వీడని ఫ్లోరైడ్ అనే కథనానికి కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ స్పందించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించడంతో శనివారం ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ పాపరావు, డీఈ నరేందర్, ఏఈ వెంకటేశ్వర్లు పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను హెచ్‌ఎంను అడిగి తెలుసుకున్నారు. కొంతకాలం నుంచి పాఠశాలకు కృష్ణానీరు సరఫరా కావడంలేదని దీనివల్ల విద్యార్థులు ఇంటి వద్ద నుంచి ఫ్లోరైడ్ నీటిని తెచ్చుకొని తాగుతున్నారని తెలిపారు. స్పందించిన అధికారులు శివన్నగూడలోని కృష్ణావాటర్ పంపుహౌజ్ వద్దకు వెళ్లి పైప్‌లైన్లు పరిశీలించారు. గ్రామానికి నీరు ఎక్కువ వెళ్తుండటం వల్ల పాఠశాలకు నీరు ఈ పైప్‌ల ద్వారా సరఫరాకావడం లేదని అన్నారు. ఈ మేరకు పాఠశాలకు వెళ్లే పైప్‌లైన్‌కు అదనంగా గేటువాల్‌ను ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, కృష్ణా వాటర్ సరఫరా సూపర్‌వైజర్‌కు ఆదేశించారు. దీంతో గేటువాల్ ఏర్పాటు చేయడంతో ఎట్టకేలకు కృష్ణానీరు పాఠశాలకు సరఫరా అయింది. వారి వెంట ఫ్లోరైడ్ మానిటరింగ్ కోఆర్డినేటర్ సద్గురు ప్రసాద్, సర్పంచ్ దేసిడి శ్రీలత సురేందర్‌రెడ్డి ఉన్నారు.

ఛాయాచిత్రం కోటి భావాలకు ప్రతిరూపం

● కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి

నల్లగొండ టౌన్: ఫొటో కోటి భావాలకు ప్రతిరూపమని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణ ప్రెస్ ఫొటో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్, ఎస్పీతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్రాలను తీయడంతో పాటు వాటిని పదిలంగా భవిష్యత్ తరాలకు అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఫొటోల ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా చేసిన ఫొటోగ్రాఫర్ల కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటో ఎగ్జిబిషన్‌లో గెలుపొందిన విజేతలను కలెక్టర్, ఎస్పీలు సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్‌ఫొటో జర్నలిస్టులు కంది భజరంగ్‌ప్రసాద్, కంది శ్రీను, కన్నెబోయిన కనకయ్య, భవానిప్రసాద్, కుశలవచారి, చేపూరి రవి, మామిడాల మధు, జిల్లా యాదయ్య, దున్న ప్రేమ్‌కుమార్, జంజిరాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్, ఎస్పీకి మొక్కను అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

విద్యావ్యాప్తి కోసం వెంకట్రామిరెడ్డి సేవలు అమోఘం

● 22న రాజా బహద్దూర్ జయంతి వేడుకలు ● ఎంపీ సుఖేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ: తెలంగాణ వైతాళికుడు, సంఘ సంస్కర్త రాజాబహద్దూర్ కొత్వాల్ వెంకట్రామిరెడ్డి జయంతి వేడుకలను ఈ నెల 22వ తేదీన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో నిర్వహించనున్నట్లు ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ చారిత్రాత్మక విద్యా వికాసకేంద్రమైన రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను ఆరోజు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు అన్నివర్గాల వారు హాజరుకావాలని కోరారు. ప్రభుత్వం అన్నివర్గాల విద్యార్థుల కోసం పెద్దఎత్తున వసతి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యకు పెద్దపీట వేయడం వల్ల వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ మూడేళ్లలో విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. రాజా బహద్దూర్ కొత్వాల్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, టీఆర్‌ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు అబ్బగోని రమేష్, నల్లగొండ రెడ్డి హాస్టల్ అధ్యక్షుడు వల్లపురెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1న సీపీఎస్ మహాధర్నా

నల్లగొండ విద్య: సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆడెపు జానయ్య, కొర్ర కృష్ణకాంత్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం సంబంధిత పోస్టర్‌ను కలెక్టరేట్ వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ మైదానం ప్రాంగణంలో నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై తమ ఆకాంక్షను చాటిచెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రవణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, అలుగుబెల్లి పాపిరెడ్డి, తెలకలపల్లి పెంటయ్య, మేడె రామకృష్ణ, లచ్చిరాంనాయక్, లింగయ్య, సైదులు, శ్రీనివాస్, శంకర్, ముకేష్, వెంకట్‌రెడ్డి, అరుణ పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థులకు మానసిక ఆనందం


● డీఐఈవో హనుమంతరావు

నల్లగొండ స్పోర్ట్స్: విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని, విద్యార్థులు ఆసక్తి ఉన్న ఆటల్లో పాల్గొనాలని డీఐఈవో హనుమంతరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మేఖల అభినవ్ స్టేడియంలో జిల్లాస్థాయి అండర్-19 అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇప్పటికే చాలా మంది విద్యార్థిని, విద్యార్థులు పలు క్రీడాంశాల్లో రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పాల్గొని అవార్డులు పొంది జిల్లాకు పేరు తెచ్చారని గుర్తుతెచ్చారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులకు 100, 200, 400, 800, 1500 మీటర్లు, 3 కిలోమీటర్లు, 5 కిలో మీటర్లు, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, హైజంప్, లాజంప్, జావెలిన్ వంటి విభాగాల్లో ఎంపిక పోటీ జరిగింది. విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై తమ ప్రతిభను కనబరిచారు. విజేతల జాబితాను నిర్వాహకులు ప్రకటించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, ఒకేషనల్ ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, కేపీఎం కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, అధ్యాపకులు సుధారాణి, డీఎస్‌డీవో మక్బూల్ అహ్మద్, అండర్-19 అసోసియేషన్ జిల్లా ఆర్గనైజర్ బీక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న హనుమంతరావు

మినీ లోకం



మంచి మాట

విధేయతను మొదట అలవరచు కోండి. సేవకుడిగా ఉండటం నేర్చు కుంటే నాయకుడయ్యే యోగ్యత లభిస్తుంది.



● వివేకానంద

సమాచారం

సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సముద్రాల



మల్లిఖార్జున్

నల్లగొండ కల్చరల్: సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సముద్రాల మల్లిఖార్జున్‌ను ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని శని వారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరిగి సముద్రాల మల్లిఖార్జున్ అసోసియేట్ అధ్యక్షుడిగా రియాజ్‌అలీ, ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, మట్టపల్లి, ముకుందం, ప్రధాన కార్యదర్శి జి.సుదర్శన్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓంకారచారి, కార్యదర్శులుగా మల్లయ్య, చంద్రమౌళి, సంపతయ్య, ఉప్పలయ్య, మహిళా ప్రతినిధి కూతురు సత్యవతి, కోశాధికారి పి.యాదయ్య, సలహాదారులుగా అనంతరామశర్మ, లక్ష్మారెడ్డి, జగిని కుశలయ్య, పుల్లారావు, శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జి.గురువయ్య వహరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

28న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్లగొండ విద్య: కేజీబీవీ ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, ఎడ్ల సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. ధర్నా కార్యక్రమానికి కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.

చేప.. చేప.. ఎందుకెండావ్!

వెలవెలబోతున్న చెరువులు, కుంటలు

జిల్లాలో సమృద్ధిగా కురవని వర్షాలు

రెండో విడత చేప పిల్లలు వదిలేందుకు ఆటంకాలు

మత్స్యకారుల కుటుంబాల అభివృద్ధిపై నీలినీడలు

పథకం అమలుకు అడుగడుగునా ఇబ్బందులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

చేపల వేటే జీవనోపాధిగా ఉన్న మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నూరు శాతం రాయితీతో చెరువుల్లో చేప పిల్లలు వదిలేందుకు పథకం రూపొందించగా, నీరు లేక నిరుపయోగంగా మారుతోంది. తొలి దశలో గత ఏడాది చేప పిల్లలు వదిలినప్పటికీ చెరువుల్లో నీరు సమృద్ధిగా లేకఅవి ఎదగలేదు. ఈ ఏడాది 5 కోట్ల చేప పిల్లలు చెరువుల్లో సాకేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం చెరువుల్లో నీరు లేక పరిస్థితి తారుమారైంది. ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో పెద్దగా చెరువులు, కుంటలు నిండలేదు. ఉమ్మడి జిల్లాలో 4500 చెరువులు, కుంటలు ఉండగా, అందులో 64 చెరువుల్లోకి మాత్రం నీరొచ్చింది. నల్లగొండ జిల్లాలో 25 చెరువుల్లో మాత్రమే నీరుంది. వాటిలో కూడా నీరు తగ్గుముఖం పడుతోంది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి



164 చెరువుల్లో 2కోట్ల 95లక్షల 23వేల చేప పిల్లలు వదిలినట్లు అధికారులు రికార్డుల్లో పేర్కొన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి 4కోట్ల 94లక్షల చేప పిల్లలు వదలాలనని ప్రతిపాదనలు పంపగా ఆమోదం లభించింది. కాగా, చెరువుల్లోకి నీరు రాకపోవడం సమస్యగా మారింది.

మత్స్యకారుల అభివృద్ధి కోసం...

మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా నూరు శాతం రాయితీతో చేప పిల్లలు చెరువుల్లో వదిలి వాటి బాధ్యతను సంఘాలకు అప్పజెప్పింది. కాగా, ఆనుంచి కూడా ఈ పథకంపై అనుమానాలే వ్యక్తమవుతున్నాయి. చెరువుల్లో లక్ష్యానికి అనుగుణంగా పిల్లలు వదులుతున్నారా లేదా అనేది తెలియని పరిస్థితి. వాటిని లెక్కించే పరిస్థితి లేకపోవడంతో సంబంధిత శాఖ సైతం కాకి లెక్కలకే పరిమితమైందన్న విమర్శలు ఉన్నాయి. ఇక నీరున్న చెరువులను గుర్తించి చేప పిల్లలు పంపిణీ చేయాలని భావించినప్పటికీ ఆగస్టు నెల మూడో వారంలో కూడా చెరువుల్లోకి నీరు రాలేదు. సెప్టెంబర్‌లో ఏ మేరకు వర్షాలు కురుస్తాయనేది కూడా సందేహంగా ఉంది. గతేడాది నీరు తక్కువగా ఉన్న చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో చేప పిల్లలను వదిలినప్పటికీ ఆశించిన స్థాయిలో అవి ఎదగలేదు. కొన్ని ప్రాంతాల్లో నీరు లేక వదిలిన చేపలు ఎండిపోయాయి. దీంతో ప్రభుత్వ ధనం వృథా అయింది. గత లోపాలను సరిదిద్దుకొని ఈసారి చేప పిల్లలను పంపిణీ చేయాలని నిర్ణయించినప్పటికీ వరుణుడు కరుణించకపోవడంతో మత్స్యకారుల కుటుంబాలకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. తొలి దశలో 80 నుంచి 100 మి.మీ. పరిణామున్న చేప పిల్లలను పంపిణీ చేయగా, ఈసారి 35 నుంచి 50 మి.మీ. సైజున్న చేప పిల్లలను వదలనున్నారు. గతంలో ఆలస్యం కావడంతో చేప పిల్లల పరిణామం చెరువులో వేసే సమాయానికి ఎదిగింది. ఈసారి ముందే వదిలేందుకు నిర్ణయించినప్పటికీ మరోసారి అదే పరిస్థితి తలెత్తే అవకాశాలున్నాయి. ఈసారి నాలుగు రకాల చేప పిల్లలను చెరువుల్లో సాకాలని నిర్ణయించారు. బొచ్చ, రవ్వ, బంగారు తీగ, మ్రిగాల చేపలు చెరువుల్లో వదలనున్నారు.



గణనీయంగా పడిపోనున్న మత్స్య సంపద

ఈసారి చెరువుల్లో నీరు లేకపోవడంతో 4.94 కోట్ల చేప పిల్లలను సాకే పరిస్థితి కానరావడం లేదు. దీంతో చేపల ఉత్పత్తి పడిపోయే అవకాశాలు ఉన్నాయి. మత్స్యకారుల అభివృద్ధి కోసం పథకం అమలవుతున్నప్పటికీ తగ్గిన నీటి వనరులు మత్స్య సంపదపై ప్రభావం చూపుతున్నాయి. గత ఏడాది అక్టోబర్, నవంబర్‌లో నీటి మట్టాలు తగ్గిన చెరువుల్లో వేసిన చేప పిల్లలు 300 నుంచి 500 గ్రాములే ఎదిగాయి. దీంతో మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోయారు. సాధారణంగా చేప పిల్లలు ఐదారు నెలల్లోనే కిలో మేరకు పెరుగుతాయి. పరిస్థితి అందుకు భిన్నంగా మారడంతో నష్టాలు వచ్చాయి. జిల్లాలో మత్స్య సంపద పడిపోవడంతో వ్యాపారులు ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి చేపలను దిగుమతి చేసుకొని మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

కార్యాచరణపై మల్లగుల్లాలు...

అటు ప్రభుత్వం, ఇటు మత్స్యశాఖాధికారులకు ప్రస్తుత పరిస్థితులు పాలుపోవడం లేదు. ఘనమైన లక్ష్యమున్న ఈ పథకాన్ని అమలు చేద్దామన్నా చెరువుల్లో నీరు లేని పరిస్థితి. దీంతో కార్యాచరణను ఏ విధంగా మార్పు చేయాలన్న దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. అరకొరగా కురుస్తున్న వర్షాలతో ఉపయోగం లేకుండాపోతోంది. ఎటు చూసినా చెరువులు బీడు బారి కనిపిస్తున్నాయి. గత ఏడాది ఆర్థికంగా దెబ్బతిన్న మత్స్యకారులు ఈ సారైనా గట్టెక్కుదామనుకున్నా వరుణుడు కరుణించకపోవడంతో చేపల పెంపకంపై ఆశలు వదులుకుంటున్నారు. మత్స్య సంపద తరిగిపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం వస్తే రవాణా భారం పడి చేపలు ధరలు సైతం పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇది చేపల ప్రియులకు ఆర్థిక భారంగా మారనుంది.



అంతటా ముసురు

● **కళకళలాడుతున్న పత్తి, కంది, పెసర పంటలు**

(నల్లగొండ)

ఉమ్మడి నల్లగొండ జిల్లా అంతటా రెండు రోజులుగా ముసురుతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన చిరు జల్లులు శనివారం విస్తరించాయి. ప్రస్తుత వర్షాలు మెట్ట పంటలకు మేలు చేస్తున్నప్పటికీ చెరువులు, కుంటలు నిండేలా లేవు. దీంతో రైతుల్లో ఓ వైపు ఆనందం వ్యక్తం చేస్తుండగా, మరో వైపు చెరువులు నిండక భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్న బాధ వ్యక్తం చేస్తున్నారు. జూన్‌లో విస్తారంగా వర్షాలు కురవగా, జూలైలో మాత్రం వెనకపట్టు పట్టాయి. ఈ నెలలో చెప్పుకోదగ్గ వర్షాలు లేనప్పటికీ అడపాదడపా కురుస్తున్న జల్లులు పత్తి, కంది, పెసర పంటలకు మేలు చేకూర్చాయి. దీంతో పత్తి దిగుబడులు బాగానే వచ్చే అవకాశాలున్నాయి. ఉమ్మడి జిల్లాల్లో 5లక్షల హెక్టార్ల మేర పత్తి సాగైంది. ప్రస్తుతానికి పంట ఆశాజనకంగా ఉండగా తెల్లబంగారం సిరులు కురిపిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శనివారం నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ, కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్ తదితర ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. కాగా, సాగర్ జలాశయానికి ఎగువ నుంచి నీరు రాకపోవడంతో ఆయకట్టు రైతులు నిరాశలో ఉన్నారు. ఆయకట్టులో ఇప్పటి వరకు బోరుబావుల కింద 10 నుంచి 12వేల హెక్టార్లలో నాట్లు పడినట్టు వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మొత్తంగా 30వేల హెక్టార్లకు సుమారు 18 నుంచి 20వేల హెక్టార్ల ఆయకట్టు భూములు పడావుగా ఉన్నాయి.

బ్యాండ్..!

అడ్డగోలు ధరలకు ఎన్‌జే స్టాంపుల విక్రయాలు

ఇష్టారాజ్యంగా స్టాంప్‌వెండర్ల దోపిడీ

పర్యవేక్షణ లోపంతో పలుచోట్ల మోసాలు

పాత బాండ్లకు అడిగినంత ఇవ్వాల్సిందే...

స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో పరిస్థితి ఇదీ...

(నల్లగొండ)

ప్రైవేటు స్టాంప్ వెండర్ల ఇష్టారాజ్యమైంది. నాన్ జ్యుడీషియల్(బాండ్లు) స్టాంపులను ఇష్టారాజ్యంగా అధిక ధరకు విక్రయిస్తూ దోపిడి చేస్తున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారు అడిందే ఆటగా మారింది. ఆస్తుల క్రయ, విక్రయదారులు, అగ్రిమెంట్‌దారులతో పాటు అఫిడవిట్, స్కాలర్‌షిప్ డిక్లరేషన్, దస్తావేజులకు ఉపయోగం కోసం వాడే బాండ్ల కోసం స్టాంప్ వెండర్ల వద్దకు వెళ్తే చమురు వదిలించుకోవాల్సి వస్తోంది. ఎవరికిపడితే వారికి స్టాంప్‌వెండర్ల లైసెన్స్‌లు ఇస్తుండటం, వారు ఎంత రేట్లకు విక్రయిస్తున్నారనేది అధికారుల వద్ద రికార్డు లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. నిబంధనల మేరకు కమీషన్ ప్రకారం నాన్ జ్యుడీషియల్ స్టాంపులు విక్రయించాల్సిన లైసెన్స్‌దారుడు అవసరాన్ని బట్టి దోచేస్తున్నారు. గతంలో రూ.10 బాండ్లు ఉండగా ప్రస్తుతం వాటి సరఫరా నిలిచిపోయింది. అసలు ఎందుకు సరఫరా కావడం లేదనే సమాచారం కూడా అధికారుల వద్ద లేదు. ప్రస్తుతం 20, 50, 100 రూపాయల బాండ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.



లైసెన్స్ ఓ చోట... విక్రయం మరోచోట

వాస్తవానికైతే లైసెన్స్ ఏ ప్రాంతంలో పొందారో ఆ ప్రాంతంలోనే బాండ్లు విక్రయించాలి. కానీ, అందుకు విరుద్ధంగా బాండ్ల విక్రయాలు సాగుతున్నాయి. దీంతో పలు అవకతవకలు చోటు చేసుకునే అవకాశముంది. ఇచ్చిన అడ్రసులోనే బాండ్లు విక్రయించి కమీషన్లు పొందాల్సిన వెండర్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రాంతంలో ఏదో ఒక షాపులో పెట్టి విక్రయాలు సాగిస్తున్నారు. ఈ పరిస్థితి ఉమ్మడి జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఉంది. కమీషన్ తీసుకుంటున్న స్టాంప్ వెండర్లు 20, 50, 100 రూపాయల బాండ్లపై అదనంగా రూ.5 నుంచి రూ.10 తీసుకుంటే పెద్దగా సమస్య ఉండదు. కానీ 50 రూపాయల బాండ్‌ను రూ.70 నుంచి రూ.80 వరకు, 100 రూపాయల బాండ్‌కు రూ.130 నుంచి రూ.170 వరకు వసూలు చేస్తున్నట్టు తెలిసింది. గతంలో సూర్యాపేట, కోదాడ, మిర్యాలగూడ ప్రాంతాల్లో ఇలా వసూలు చేయగా, ప్రస్తుతం ఉమ్మడి జిల్లా మొత్తం ఇదే పరిస్థితి ఉంది.

రికార్డుల పరిశీలన జాడేదీ...


స్టాంప్ వెండర్లు ప్రతి సోమవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి వారు విక్రయించిన బాండ్ల సంఖ్య, స్టాక్ వివరాలు తెలియజేసి సబ్ రిజిస్ట్రార్ల సంతకాలు తీసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా ప్రతి ఏటా డిసెంబర్ 31న పూర్తి వివరాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇచ్చి కొత్త రిజిస్టర్లు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ, దానికి విరుద్ధంగా రికార్డుల పరిశీలన లేకుండా పోతోంది. స్టాంప్ వెండర్లపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారి ఇష్టారాజ్యంగా మారింది. ఇక సంవత్సరం క్రితం బాండ్లు ఎవరికైనా అవసరం ఉంటే స్టాంప్ వెండర్ అడిగిన రేటు ఇచ్చుకోవాల్సి వస్తోంది. ప్రతి ఏటా మిగిలిన బాండ్లను స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖకు వెండర్లు అప్పగించకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే గాక కొనుగోలుదారులపై భారం పడుతోంది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.30 (అడుగులు)
(115.78 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 669 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 850 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 850 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 780.00 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 637.65 అడుగులు
ఇన్‌ఫ్లో : 405 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.55 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.



చెట్ల పెంపకానికి మార్కులు

- పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల భాగస్వామ్యం
- 12 మందితో ట్రీ బ్రిగేడియర్స్ కమిటీ
- భాగస్వామ్య విద్యార్థులకు 20 మార్కులు
- ఉమ్మడి జిల్లాలో 4,234 పాఠశాలలు 5,18,184 మంది విద్యార్థులు
- 4,91,935 లక్షల మొక్కల పెంపకమే లక్ష్యం

(కోదాడ)

కాలుష్య నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తోంది. అందులో భాగంగా హరితహారంలో మొక్కలు నాటుతూ పర్యావరణ సమతుల్యతకు పాటుపడుతోంది. భావితరాల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ పాఠశాలలలోని ఆవరణలో మొక్కలు నాటేందుకు కమిటీలను ఏర్పాటు చేసి, వారి కృషితో మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టింది. అంతేకాక విద్యార్థులను ప్రోత్సహించేందుకు వార్షిక మార్కులతో పని లేకుండా అదనంగా 20 మార్కులను ఇచ్చేందుకు రూపకల్పన చేసింది. అందుకు విద్యార్థుల భాగస్వామ్యంతో ట్రీ బ్రిగేడియర్స్ (చెట్ల సంరక్షణ దళ) కమిటీని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించింది. కాగా 12 మంది విద్యార్థులు, ఎస్ఎంసీ చైర్మన్, ఇద్దరు తల్లిదండ్రులను కమిటీలో భాగస్వాములుగా నిర్ణయించింది. చెట్లను నాటడం, నీరు పోయడం, సంరక్షణ చేపట్టడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. అందుకు సత్యదూత సహాయం తీసుకొని మొక్కల సంరక్షణ చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఇప్పటికే ఉపాధ్యాయులకు సూచించింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఉన్న 4,234 పాఠశాలలో 4,91,935 మొక్కలను విద్యార్థులతో నాటాలని సూచించడంతో పాటు కొన్ని మొక్కలను మూడో విడత హరితహారంలో విద్యార్థుల భాగస్వామ్యంతో నాటించడం జరిగింది. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ మొక్కల పెంపకానికి, సంరక్షణకు ప్రోత్సాహకాలు ఇస్తూ కమిటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమంటున్నారు విద్యానిపుణులు. ఫలితంగా పాఠశాలలో విద్యార్థులతో నాటే మొక్కలు పర్యావరణకు తోడ్పడటమే కాక, పర్యావరణ సమతుల్యతకు దోహదపడుతాయని వారు అంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో 4,91,935 మొక్కలు నాటే కార్యక్రమం

రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత హరితహారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మొక్కలను పాఠశాలలో నాటేందుకు రంగం సిద్ధం చేసింది. అందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని 4,234 పాఠశాలలో 4,91,935 మొక్కలను నాటాలని ప్రధానోపాధ్యాయులకు, ఎంఈవో, డీఈవోలకు సూచించింది. అందుకు ప్రతి పాఠశాలలో ఒక గ్రీన్ కోర్ స్టూడెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించింది. దీంతో కోర్ కమిటీ పాఠశాల విస్తీర్ణం, ఖాళీ ఆవరణ స్థలాన్ని బట్టి ఆయా పాఠశాలల్లో మొక్కలు నాటనున్నారు. ఇప్పటికే కొన్ని పాఠశాలలో మొక్కలు నాటగా, మరికొన్ని పాఠశాలలో నాటుతున్నారు. పాఠశాలలో 50లోపు మొక్కలు నాటేందుకు వీలుంటే విద్యార్థులే గుంతలు తీసి మొక్కలు నాటాల్సి ఉంటుంది. 50కి మించి ఉంటే ఉపాధిహామీ కూలీల సహాయం తీసుకోవాల్సి ఉంటుంది.

ట్రీ బ్రిగేడియర్స్ (చెట్ల సంరక్షణ దళ) కమిటీ లక్ష్యం

ప్రతి పాఠశాలలో 12మంది విద్యార్థులు, ఎస్ఎంసీ చైర్మన్, ఇద్దరు తల్లిదండ్రులను ట్రీ బ్రిగేడియర్స్ (చెట్ల సంరక్షణ దళ) కమిటీగా ఏర్పడతారు. వారు మొక్కలు నాటడం, నీరు పోయడం, వాటిని సంరక్షించడం బాధ్యత. అందుకు పాఠశాలలో నియమించిన సత్యదూత సహాయం తీసుకొని మొక్కల ఎదుగుదలకు కృషి చేయాల్సి ఉంటుంది.



కమిటీ విద్యార్థులకు ప్రోత్సాహక మార్కులు

పర్యావరణ సమతుల్యతే ప్రధాన లక్ష్యంగా భావించిన ప్రభుత్వం విద్యార్థులతో అది సాధ్యం అవుతుందని ఆలోచించి మొక్కలు పెంచే విద్యార్థులకు పోత్సాహక మార్కులు ఇవ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగా హరితహారంలో పాల్గొని మొక్కలు పెంచే విద్యార్థులకు సాధారణంగా వచ్చే వార్షిక మార్కులతో సంబంధం లేకుండా అదనంగా 20 మార్కులు ఇవ్వనుంది. దీంతో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడటమే కాకుండా మొక్కల పెంపకాన్ని బాధ్యతగా చేపట్టి భావితరాలకు భవిష్యత్ ఇవ్వనున్నారని నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హరితహారంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలనే ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని వారంటున్నారు. విద్యార్థులే కాక స్వచ్ఛంద సంస్థలను సైతం భాగస్వాములను చేసి ప్రోత్సాహక బహుమతులు అందించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని వారు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

ఆధునిక యంత్రాలతో ఖర్చు, సమయం ఆదా

- కర్ణాటక అగ్రికల్చర్ టూర్‌కు వెళ్లిన తెలంగాణ బృందం
- యంత్రాలపై అవగాహనలో పాల్గొన్న మోత్కూరు సింగిల్ విండో చైర్మన్

మోత్కూరు : కర్ణాటక రాష్ట్రంలో వ్యవసాయానికి వినియోగిస్తున్న ఆధునిక వ్యవసాయ యంత్రాలను పరిశీలించి వాటి వినియోగంపై అవగాహనను పెంచుకోవడానికి మన రాష్ట్రం నుంచి కర్ణాటక వెళ్లిన బృందంలో అధికారులతో పాటు టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఉన్నారు. శనివారం కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ అగ్రికల్చర్ అండ్ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయాన్ని, జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు ఆధునిక యంత్రాలతో సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలను ఈ బృందం పరిశీలించింది. విత్తనాలు విత్తే యంత్రాన్ని, హైడ్రాలిక్ సిస్టమ్ ద్వారా ఏ మాత్రం ఎత్తు, పల్లాలు లేకుండా లెవలింగ్ చేసే యంత్రాన్ని, పత్తి చేను ఎంత ఎత్తు పెరిగినా సరే స్ప్రే చేయగలిగే యంత్రాన్ని, సోలార్ స్ప్రేయర్లను వారు పరిశీలించారు. వాటి పని తీరుపై ఆ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనంతచార్ వారికి అవగాహన కల్పించారు. మన రాష్ట్రంలో వరి పంటకు నారు పోసి, బురద దుక్కి తయారు చేసి నాటు వేస్తారు. అక్కడ మెట్ట పంటలకు దున్నినట్టుగా పొడి దుక్కి దున్ని, దుక్కిలోనే సాళ్లలో వరి విత్తనాలు విత్తుతారు. బురద ఉండదు. వరి విత్తనాలు మొలకెత్తాక అవి వర్షాధారంతో పండుతుందని, వర్షాభావం ఏర్పడినప్పుడు నీటి వసతి ఉంటే ఆరు తడులు ఇస్తే సరిపోతుందని రైతులు తెలిపారు. వ్యవసాయంలో ఆధునిక యంత్రాలను వినియోగిస్తేనే ఖర్చు, సమయం ఆదా అవుతుందని, ఇంతో అంతో మిగులుతుందని చెప్పారు. కర్ణాటక వెళ్లిన బృందంలో ఆగ్రో చైర్మన్ కిషన్‌రావు, ఇరిగేషన్ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, హౌసింగ్ చైర్మన్ భూమారెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, ఏడీ శ్యాంసుందర్‌రెడ్డి, ఆగ్రోస్ ఆర్ఎం వెంకన్న ఉన్నారు.



విత్తనాలు వేసే యంత్రాన్ని పరిశీలిస్తున్న తెలంగాణ బృందం



సోలార్ స్ప్రేయర్లను పరిశీలిస్తున్న తెలంగాణ బృందం



యంత్రాల పనితీరును వివరిస్తున్న కర్ణాటక యూనివర్సిటీ ప్రొఫెసర్ అనంతచార్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యాక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మట్టి గణపతే మహాగణపతి





బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలు

(కలెక్టరేట్, సూర్యాపేట/కోదాడ రూరల్)

ఎలాంటి కార్యమైనా ప్రారంభించే ముందు విఘ్నాలు తొలగాలని, సుఖశాంతులతో వర్ధిల్లాలని ముందుగా వినాయకుడిని పూజిస్తుంటాం. అలాంటిది మానవ మనుగడకే ముప్పు వాటిల్లజేసే "ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్"తో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి వాతావరణాన్ని కలుషితం చేసున్నాం. వినాయక చవితి తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరిగే ఉత్సవాలు. పల్లెల నుంచి పట్టణాల వరకు ప్రతివీధిలో గణేష్ విగ్రహాలను నెలకొల్పడం సాంప్రదాయం. కానీ, గణేష్ విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసినవే ఎక్కువగా నెలకొల్పుతుంటారు. వీటివల్ల పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉంది. అందుకోసం బంకమట్టితో చేసిన విగ్రహాలు ఎంతో మేలని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది జిల్లాలో పీవోపీ విగ్రహాలను నియంత్రించేందుకు కలెక్టర్



విగ్రహాల తయారీని పరిశీలిస్తున్న కలెక్టర్

కడవేరు సురేంద్రమోహన్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందుకోసం ప్రభుత్వం నుంచే బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలను అందించేందుకు చర్యలు చేపట్టారు. దీని ద్వారా పీవోపీ విగ్రహాలను తగ్గించి.. పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చనే భావనతో మట్టి విగ్రహాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశారు.

మట్టి విగ్రహాలతో ప్రయోజనం

బంకమట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలతో వాతావరణ కాలుష్యం ఉండదు. నిమజ్జనం చేసిన అనంతరం త్వరగా కరిగిపోతాయి. ఈ విగ్రహాల తయారీలో ఎలాంటి రసాయన పదార్థాలు ఉపయోగించకపోవడంతో జల కాలుష్యం ఉండదు. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు కలగదు. అందుకోసం బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలను జిల్లాలో ఈ ఏడాది వినాయక చవితి పండుగకు నెలకొల్పాలని కలెక్టర్ సురేంద్రమోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు.



సూర్యాపేట, కోదాడల్లో మట్టి విగ్రహాలను తయారు చేసే తయారుదారులకు బంకమట్టితో వినాయక విగ్రహాలను తయారు చేయాలని ఆదేశించారు. అంతేగాక హైదరాబాద్ నుంచి మరికొన్ని మట్టి వినాయక విగ్రహాలను తెప్పించనున్నారు.

జిల్లాలో 10 వేల విగ్రహాల పంపిణీ

జిల్లాలో వినాయక చవితి సందర్భంగా పీవోపీ విగ్రహాలను నెలకొల్పడాన్ని తగ్గించేందకు కలెక్టర్ సురేంద్ర మోహన్ 10వేల మట్టి విగ్రహాలను జిల్లావ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రతి మండలానికి రెండు పెద్ద విగ్రహాలు, 500చిన్న విగ్రహాలను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే

మందకొడిగా విగ్రహాల అమ్మకాలు

ఈ ఏడాది వినాయక చవితి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాల్సిన ప్రజలు గ్రామాల్లో కరవు చాయలు నెలకొనడంతో పండుగ వాతావరణం పూర్తిగా కొరవడింది. గత సంవత్సరంలో ఇదే సమయంలో పెద్దఎత్తున వారం రోజుల ముందు నుంచే విగ్రహాల కొనుగోలు, మండపాల నిర్మాణంతో గ్రామాల్లో వారం రోజుల నుంచే పండుగ వాతావరణం నెలకొనివుండేది. పిల్లలు, పెద్దలు పుస్తకాలు పట్టుకుని వీధుల వెంట చందాల కోసం తిరుగుతూ కనిపించేవారు. బావులు, బోర్ల కింద గ్రామాల్లో కొద్దో గొప్పో నాట్లు వేశారు. 80 శాతం పైగా భూములు బీడు భూము లుగా దర్శనమిస్తున్నాయి. చవితి పండగపై యువకుల్లో సైతం ఆనందం సన్నగిల్లింది. ఒకప్పుడు ప్రతి గ్రామంలో 10 నుంచి 20వ రకు విగ్రహాలు ఏర్పా టు చేసేవారు. ఇందుకోసం దాతల నుంచి చందాలు సేకరించేవారు. ఈ సంవత్సరం ఒక్కో గ్రామంలో 3 నుంచి 5 విగ్రహాలు ఏర్పా టు చేయడం మహా కష్టం గా ఉందన్నారు. ప్రతి ఏడాది ఇప్పటివరకు సగం పైగా విగ్రహాలు కొనుగోళ్లు జరిగేవి.



పీవోపీ విగ్రహాలతో ముప్పు

'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' విగ్రహాల వల్ల ముప్పు వాటిల్లనుంది. పీవోపీ విగ్రహాలు పలు రసాయన పదార్థాలతో తయారు చే స్తారు. ఆ రసాయనంలో జిప్సం, సల్ఫర్, పాస్పరస్, మెగ్నీషియం, మెర్క్యూరీ, కాడ్మియం, ఆర్సెనిక్, కార్బన్ వంటి హానికరమైన రసాయనాలతో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇలా తయా రు చేసిన విగ్రహాలను చెరువులు, కాల్వల్లో నిమజ్జనం చేయడం వల్ల జలకాలుష్యం జరు గుతుంది. దీని ద్వారా జలచరాలు మృత్యువాతకు గురవుతాయి. అంతేగాక భూగర్భజలాలలు కూడా కలుషితమయ్యే ప్రమాదం ఉంది. చేపలు, జంతువులు, ఆ నీటిని తాగడం.. చేపలు తినడం వల్ల ప్రజలకు వ్యాధులు ప్రబలే ప్ర మాదం ఉంది. అదేవిధంగా టైఫాయిడ్, హెపటైటిస్, కలరా, గ్యాస్ట్రిక్ సమస్యలు, డయేరియా, చర్మవ్యాధులు, కంటి వ్యాధులు వచ్చే అవకశాలు ఉంటాయి.



పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి





పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలి. గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా భక్తులు పీవోపీతో తయారు చేసిన విగ్రహాలను నెలకొల్పడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది. ఇప్పటికే వందల కోట్లతో చెరువులను అభివృద్ధి చేసుకున్నాం. తిరిగి ఆ చెరువుల్లో పీవోపీతో తయారు చేసిన విగ్రహాలను వేయడం వల్ల చెరువులు కాలుష్య కోరల్లో చిక్కుకోనున్నాయి. ఈ ఏడాది జిల్లాలో 10వేల మట్టి విగ్రహాలను ఉచితంగా అందిం చేందుకు చర్యలు చేపట్టాం. ఇళ్లల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పి పూజించాలనుకునే వారికి కూడా అందిస్తాం. అందుకోసం జనహిత కాల్ సెంటర్ నెం.9494181920కు ఫోన్‌చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.

- కె.సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్

ఈ ఏడాది 20శాతం కూడా అమ్మకాలు జరగలేదని రాజస్థాన్‌కు చెందిన తయారీ దారులు రామన్, చేతన్ అన్నారు. తమ్మర పం చాయతీ పరిధిలోని ఆశోక్‌నగర్‌లో గణేష్ విగ్రహాల తయారీని గత 6నెలల కింద ప్రారంభించామన్నారు. గతేడాదిలో ఇదే సమయం లో 200విగ్రహాలు అమ్ముడుపోగా, ఈ ఏడాది 80 వరకు మాత్రమే అమ్మకాలు జరిగాయి. ఈ సంవత్సరం కరువు ఛాయలు ఏర్పడడం వల్ల తాము పెట్టిన పెట్టుబడులు వస్తాయో లేదో అని తయారీ దారు లు ఆందోళన చెందుతున్నారు.

సండే సెలబ్రిటీ SUNDAY CELEBRITY

శిఖరాన్ని జయించిన గిరిపుత్రులు

- **ఎవరెస్ట్ తదుపరి లక్ష్యమంటున్న ఇద్దరుమిత్రులు**
- **పట్టుదలతోనే విజయ తీరాలకు చేరామంటున్న అరుణ్, శ్రీకుమార్**



లక్ష్యం ఎంత పెద్దదైనా సంకల్పం ముందు బలాదూరే అని నిరూపించారు ఉమ్మడి జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు. వ్యవసాయ అధారిత కుటుంబా లకు చెందిన ఆ ఇద్దరు తమలోని ఆసక్తిని పట్టుదలగా మార్చుకుని ఆఫ్రికా ఖండంలోని 19,431 అడుగుల ఎత్తైన 'కిలిమంజారో' పర్వతాన్ని అధిరోహించి జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర ఖ్యాతిని చాటారు. పాట్లావత్ అరుణ్‌నాయక్, పాత్లిమా శ్రీకుమార్‌నాయక్ పర్వతారోహణ ముగించుకుని భువనగిరి వచ్చిన ఆ ఇద్దరికి ఆత్మీయ స్వాగతం లభించింది. చదువుకుంటున్న కళాశాలలో శుక్రవారం అడుగిడిన వారిద్దరికి అభినందనలు వెల్లువెత్తాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

● భువనగిరి టౌన్

అందరికీ భిన్నంగా కనిపించే లక్ష్యంతో సాహస క్రీడల్లో ప్రా చుర్యం పొందిన పర్వతారోహణను ఎంచుకున్నట్లు అరుణ్, శ్రీకుమార్ చెబుతున్నారు. ఇద్దరు వేర్వేరు ప్రాంతాలకు చెందిన వారైన ప్పటికీ భువనగిరిలోని సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నాలుగో తరగతి నుంచి ఇంటర్ వరకు కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతూ ఎస్సీ బాలురజూనియర్ కళాశాల హాస్టల్‌లో ఉంటున్నారు. పర్వతారోహణపై భువనగిరి ఖిల్లాపై కోచ్ బి.శేఖర్‌బాబు ఆధ్వర్యంలో ప్రాథమిక శిక్షణ పొందారు. అనంతరం ఆశ్రమ పాఠశాల సొసైటీ సహకారంతో పదో తరగతి చదువుతున్న క్రమంలో డార్జిలింగ్‌లోని 17వేల ఫీట్ల ఎత్తుగల రెనాక్ పర్వతాన్ని అధిరో హించారు. 2017 వేసవిలో ఉత్తర ఖండంలోని నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటరింగ్ ఆధ్వర్యంలో 5,670 అడుగుల ఎత్తుగల డి-కె డి-2 పర్వతంపై నెలరోజుల పాటు ఆడ్వాన్స్ కోర్సు





పూర్తిచేశారు. తాజాగా ఏపికి చెందిన టీంలీడర్ రఘునాథ్‌రెడ్డి స్పాన్సర్‌గా వ్యవహరించడంతో అతడి నేతృత్వంలో 15మందితో కూడిన బృందంతో కలసి ఆగస్టు 14న కిలిమంజారో పర్వత శిఖరానికి చేరుకున్నారు.

పయనం సాగిందిలా...

ఈనెల 10న ఘాట్ రోడ్డులో 8కిలోమీటర్ల నడక మార్గంలో కిలిమంజారో సమీపంలోని హరాంబో కురే చేరుకున్నారు. జీరో డిగ్రీ సెల్సిగ్రేడ్ చలిలో రాత్రి అక్కడే గడిపారు. మరుసటి రోజు బిస్కెట్లు, డ్రై ఫ్రూట్స్ తదితర ప్యాకింగ్ ఆహార పదార్థాలు, పర్వ తారోహణ సామాగ్రితో కూడిన ఏడు కిలోల బరు వును మోస్తూ.. చలిగాలుల నడుమ 'కిలి మంజారో' పర్వతం బేస్ క్యాంప్ కిబోహర్ చేరుకుని రెండు రోజుల వ్యవధిలో సుమారు 4,200మీటర్ల ఎత్తు వరకు వెళ్లారు. కానీ, వాతావరణం అనుకూ లించకపోవడంతో తిరిగి బేస్ క్యాంపునకు చేరుకు న్నారు. మరుసటి రోజు 13న ఉదయం రెండో ప్రయత్నంగా పర్వతారోహణ ప్రారంభించి..

14న ఉదయం 5.56నిమిషాలకు లక్ష్యాన్ని చేరుకుని జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. భువనగిరి రాక్ క్లైంబింగ్ స్కూల్ ప్రిన్సిపల్ జి.శేఖర్ బాబు, మిత్రుడు సరగడ కరుణ్ ప్రోత్సా హంతోనే లక్ష్యాన్ని సాధించి నట్లు, తమ తదుపరి టార్గెట్ ఎవరెస్ట్ అంటున్నా ఆ ఇద్దరు మిత్రుల అనుభూతులు వారి మాటల్లోనే...



నిరాశ నుంచి విజయం వైపు



మా స్వగ్రామం నాగార్జున సాగర్ మండలం పిల్లిగూడ తండా అమ్మానాన్న లోక్‌పతి - శాంతి అక్క డే వ్యవసాయం చేస్తున్నారు. 2014లో ఎవరెస్ట్ అధిరోహణకు పూర్ణ, ఆనంద్‌తోపాటు నేను ఎన్నికయ్యాను. కానీ, చివరి దశలో ఫిట్‌నెస్ కారణంగా బృందం నుంచి నన్ను తప్పించారు. అప్పటినుంచి నాలో పెరిగిన పట్టు దల ఫలితమే కిలిమంజారో పర్వతారోహణ.

- శ్రీకుమార్

పట్టుదలతో సాధించా



మా స్వగ్రామం డిండి మండలం తవ్లాకాపూర్ గ్రామం కొత్తతండా. అమ్మానాన్న చందు- నిర్మల వ్యవసాయం చేస్తారు. తమ్ముడు సాయిప్రతాప్ ఆశ్రమ పాఠశా లలో తొమ్మిదో తరగతి చదు వుతున్నాడు. చిన్నప్పటినుంచే అందరిలోకి భిన్నంగా కనిపించేందుకు చేసిన ప్రయత్నమే పర్వతారో హణ. లక్ష్యానికి వంద ఫీట్ల దూరంలో ఉన్నప్పుడు ఆక్సిజన్ అందక తీవ్ర ఇబ్బందికి గురయ్యాను.

- అరుణ్



సల్లంగ సూడమ్మా.. ముత్యాలమ్మా..

- **కోర్కెలు తీర్చే కల్పవల్లి పోచమ్మ తల్లి**
- **ప్రతిఏటా శ్రావణమాసంలో బోనాల జాతర**
- **జాతరకు భారీ ఏర్పాట్లు పూర్తి**
- **లక్షమంది భక్తులకు సౌకర్యాలు**
- **ప్రభలతో ప్రదర్శనలు చేయనున్న రైతులు**
- **500ఏళ్లుగా పోచమ్మ జాతర**





(హుజూర్‌నగర్)

తెలంగాణ జిల్లాలో అతిపెద్ద జాతరలో ఒకటిగా పిలువబడే ముత్యాలమ్మ జాతరకు ముహూర్తం కుదిరింది. మరికొద్ది గంటల్లో శతాబ్దాల కాలం నాటి పోచమ్మ ఆలయంలో ముత్యాలమ్మ జాతర ప్రారంభం కానుంది. "సల్లంగ సూడు గంగమ్మ తల్లీ" అంటూ భక్తులు ముత్యాలమ్మను కొలిచే క్షణం ఆసన్నమైంది. హుజూర్‌నగర్‌లో మూడురోజుల ముత్యాలమ్మ జాతరకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదివారం పెద్దముత్యాలమ్మ (పోచమ్మతల్లి), సోమవారం చిన్న ముత్యాలమ్మ, గురువారం కనకదుర్గమ్మకు ప్రభలు కట్టి ఘనంగా జాతర నిర్వహించనున్నారు. ప్రతిరోజు జాతరకు లక్ష మంది భక్తులు హాజరుకానున్నారు. 5శతాబ్దాలుగా ప్రతి ఏడాది శ్రావణమాసంలో పోచమ్మ తల్లికి, ముత్యాలమ్మ, మద్దిరావమ్మ, అంకమ్మ, మహాలక్ష్మమ్మ దేవతా మూర్తులు పూజలందుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గురువారం జాతరకు సూచకంగా చల్లగుడి ఎత్తారు. దీంతో ఇక ముత్యాలమ్మ జాతరకు బ్రహ్మ ముహూర్తం ఖరారు చేశారు. ఎంతో మహిమాన్వితం కలిగిన ముత్యాలమ్మ, పోచమ్మతల్లి దేవతల జాతరకు పోలీస్, రెవెన్యూ, నగర పంచాయతీ యంత్రాంగం భారీ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఈ ఆలయానికి సుమారు 500ఏళ్ల చరిత్ర ఉంది. పోచమ్మ అంటే ముత్యాలమ్మ అని పిలుస్తారు. అసలు హుజూర్‌నగర్‌ను పూర్వం పోంచర్ల అని పిలిచేవారు. ఇప్పటికీ నైజాం నవాబుల రికార్డుల్లో హుజూర్‌నగర్ పేరు పోంచర్లగా ఉంటుంది. హుజూర్‌నగర్‌లోని ముత్యాలమ్మ చెరువులో పడమట దిక్కున పోచమ్మ దేవాలయం నిర్మించారు. గ్రామదేవతగా పిలుస్తున్న ముత్యాలమ్మ(పోచమ్మ) తల్లి చల్లని దీవెనలతో భక్తులు ఆధ్యాత్మికతతో వాతావరణంలో విలసిల్లుతున్నారు.

ముత్యాలమ్మ (పోచమ్మ) తల్లి చరిత్ర

పట్టణంలోని ఊరచెరువులో వెలిసిన ముత్యాలమ్మతల్లి(పోచమ్మ) తల్లి ఆలయానికి 500 ఏళ్ల చరిత్ర ఉంది. నాడు పోచమ్మతల్లి విగ్రహాన్ని కొంతమంది హుజూర్‌నగర్ (పోంచర్ల) గ్రామం మీదుగా ఎడ్లబండ్లపై తీసుకెళుతుండగా, బండి శిరస్సు విరగగా, దీంతో భక్తులు బండి శిరస్సును చేసి తిరిగి బండికట్టే సమయంలో పోచమ్మతల్లి తాను ఇక్కడే కొలువు తీరతానని, తన పేరుమీదే పోంచర్ల అనే నామకరణం జరిపి భక్తుల కోర్కెలు తీరుస్తానని చెప్పడంతో విగ్రహాన్ని అక్కడే వదిలివెళ్లారు. పోచమ్మ తల్లి గ్రామపెద్దల కలలో కనిపికి ముత్యాలమ్మ తల్లిగా ఇక్కడ భక్తులతో సేవలందుకుంటానని చెప్పగా, పట్టణంలో గుడినిర్మించినట్లు చరిత్ర. నాటి నుంచి ప్రతి ఏడాది శ్రావణ మాసంలో ముత్యాలమ్మ తల్లికి రైతులు ప్రభలతో ప్రదర్శన చేసి, బోనాలు సమర్పించి, మేకలు, గొర్రెలు, కోళ్లను బలివ్వడం సాంప్రదాయంగా వస్తోంది. అంతకుముందే గ్రామంలో ముత్యాలమ్మతల్లి ఉండగా, ఆమెను మరొకచోట ప్రతిష్ఠించి ఆ దేవతను చిన్న ముత్యాలమ్మ తల్లిగా, పోచమ్మను పెద్ద ముత్యాలమ్మగా నామకరణం చేస్తూ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. కాగా, చిన్న ముత్యాలమ్మ ఆలయంలో ముత్యాలమ్మతోపాటు మద్ది రావమ్మ, అంకమ్మ దేవాలయాలను నిర్మించగా పెద్ద ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో పోచమ్మతల్లి, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ ఆలయాలు నిర్మించి పూజలు చేస్తున్నారు. గుడి ఎదుట పోతురాజు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఏటా వేలమంది రైతు కుటుంబాలు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లకు ప్రభలు కట్టి ప్రదర్శన చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈనెల 28న నిర్వహించే జాతరకు రైతులు ప్రభలు కట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, నాటి నుంచి నేటివరకు ఎంతో వైభవోపేతం గ్రామస్థులు ముత్యాలమ్మ జాతరను నిర్వహిస్తున్నారు. కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పోచమ్మతల్లి జేజేలు అందుకుంటుంది.



డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్ లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 275.6 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 251.7 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీబీఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఒ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.



రామచంద్రారెడ్డి ఉప్పుల

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లున్, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వాల్ రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ జురెకెన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకున్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ప్రెయామ్స్ వంటి ఆధునిక బైపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ బైపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బదాణీలు వంటివి మంచి బలవర్ధకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీలు శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ పాటీ యాసిడ్స్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలు తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బదాణీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాకేజ్డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కీన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బదాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుచేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బదాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బదాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బదాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడీ టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:
ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్టు)
పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore$? = 169

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
= (21 × 207 × 7) ÷ (196 × 23)
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25
$\Rightarrow$ 1457.58 – ? = 1294.25
$\Rightarrow$? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
= 29

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :


11. (2) The number series is as follows:
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$


15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec = $\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఒఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఒఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఒఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఒఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిల్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్



ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



రంగులు అద్దండి



జవాబులు


చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

- ASIAN CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
- ASIAN - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
- ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
- ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
- ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
- ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
- ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
- PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
- PVR 10.20,1.30,4.40,7.50,11.00
- PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
- PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
- PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
- INOX 11.15,1.00,4.10,7.25,10.40
- INOX 10.50,12.55,4.00,7.05,10.10
- Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
- Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
- Cinépolis 11.10,1.50,4.30,7.15,10.25
- Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
- Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
- TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
- Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
- 11.30,2.30,8.00,11.00
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK MULTIPLEX 11.00,4.30,7.30,10.00
- ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- - వరంగల్ 12.45,3.55,7.05,10.15
- SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15
- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
- నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
- స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
- అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

- సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
- సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
- నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
- ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
- BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
- విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
- సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
- రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
- సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
- శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15

INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

ASIAN Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

ASIAN Cinemas 10.50,4.30,7.30

ASIAN Radhika కాప్రా - 10.50,4.25,10.20

ASIAN Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

ASIAN Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

ఘనంగా.. బోనాలు



నాంపల్లిలో..



నాంపల్లిలో..

నాంపల్లి: మండల కేంద్రంలో శ్రావణమాసం సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం మడియాల మాచీ దేవుని బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, డీజే పాటల నృత్యాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరి నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మడియాల మాచీ దేవునికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో రజకసంఘం నాయకులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో...

శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి మహిళలు ముత్యాలమ్మకు నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా డీజే పాటల నడుమ ముువకులు, మహిళలు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు రూరల్: మండలంలోని చీకటిమామిడి గ్రామపంచాయతీ పరిధిలోని మదనాపురం గ్రామంలో ఊరబోనాల పండుగను గ్రామస్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా బోనాలను అందంగా అలంకరించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

మునుగోడు: మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రావిగూడెంలో ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పసుపుకుంకుమలతో అలంకరించి తయారు చేసిన బోనాలను ముత్యాలమ్మకు నైవేద్యంగా సమర్పించారు. వేడుకల్లో టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం, మాజీ ఎంపీటీసీ గుర్రం యాదయ్య, నాయకులు తీగల నర్సింహ, యాదయ్య, ఉడుత శ్రీశైలం, సైదులు, గుర్రం లక్ష్మయ్య, వరికుప్పల ఇద్దయ్య, తీగల శంకర్, శివరాత్రి వెంకన్న, జానీ పాల్గొన్నారు.



మునుగోడు మండలంలో..

శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు



సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న భక్తులు

మునుగోడు రూరల్: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మండలంలోని పలివెల గ్రామంలో శనివారం శ్రీ చెన్నకేశవ వీరాంజనేయస్వామి దేవస్థానంలో భక్తులు సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ గండు పద్మ సత్యనారాయణ, పూల షాలిని, వసంత, పూజారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



మొక్కలునాటుతున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు

దేవరకొండ టౌన్: హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం కొంపెల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మొక్కలునాటారు. అనంతరం టీపీవీఎస్ అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్ మాట్లాడుతూ మొక్కలునాటి పర్యావరణాన్ని కాపా డాలని కోరారు. కార్యక్రమంలో మల్లేష్, గోపిగౌడ్, ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యాయులు ముత్యాలు, నీలమ్మ పాల్గొన్నారు.

'సక్రమంగానే ఇంటి నిర్మాణాలు'

మునుగోడు: కొనుగోలు చేసిన స్థలంలోనే తాము ఇంటి నిర్మాణాలు చేస్తున్నామని మునుగోడు ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణాదారులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. స్థానికంలో ఆయా దుకాణాదారులు నిర్మాణం చేసుకున్న స్థలాలు అక్రమ కబ్జాలు చేసుకున్నారని పేర్కొంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శి నోటీసులు ఇవ్వడాన్ని తప్పు పట్టారు. అట్టి స్థలాలు తాము కొనుగోలు చేసుకున్నాయని, వాటికి సంబంధించి తమ వద్ద ధృవీకరణ పత్రాలు ఉన్నాయని వారు స్పష్టం చేశారు. కొందరు కావాలని కక్ష్యపూరితగా అక్రమ కబ్జాలు చేస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారే తప్పా అది నిజం కాదని తెలిపారు. తమకున్న ఇంటి స్థలాలు నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన అనంతరం రిజిస్ట్రేషన్‌లు చేసుకున్నామన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు ఆ మేరకు స్పందించాలని పేర్కొన్నారు. సమావేశంలో దుకాణాదారులు నారబోయిన సుధాకర్, ప్రసాద్, పురుషోత్తం, జిట్టగోని లింగస్వామి, కోడి రాములు, టి. స్వామి, పి. రాములు, కోడి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



పట్టా ధృవీకరణ పత్రాలను చూపుతున్న దుకాణాదారులు

ప్రజా సమస్యలను పట్టించుకోని

ప్రభుత్వాలకు మనుగడలేదు

చండూరు: ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభు త్వాలకు మనుగడ లేదని తెరటుపల్లి మాజీ ఎంపీటీసీ సత్తయ్య అన్నారు. శనివారం మండలం కోసం గట్టుప్పల ప్రజలు చేపడుతున్న 313వ రోజు దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. ఒక సమస్యపై గ్రామస్థులంతా కలిసి కట్టుగా 313 రోజులుగా దీక్షలు చేపట్టిన దాఖలాలు గతంలో లేవన్నారు. అయినా ప్రభుత్వం ఈ మండల దీక్షలను గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా ప్రభుత్వం గట్టుప్పల ప్రజల కోరికను గుర్తించి వెంటనే గట్టుప్పలను మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమానికి మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అధ్యక్షత వహించగా కార్యక్రమంలో బీపీఎల్ గౌడ్, మోదుగు బాల్‌రెడ్డి, పరందాములు, దేవయ్య, చిల్లాపురం సుధాకర్, పెదగోని రాములు, చెరుపల్లి సత్తయ్య, శంకరయ్య పాల్గొన్నారు.



313వ రోజు దీక్ష చేపడుతున్న గ్రామస్థులు

'గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి'

మునుగోడు: వినాయకచవితి వేడుకలను పురస్కరించుకొని నిర్వహించే నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ ఎ.రాములు అన్నారు. మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం మైత్రి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలన్నారు. డీజేలు నిషేదమని, వాటికి అనుమతుల్లేవని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ పందుల నర్సింహ, ఎంపీటీసీ పందుల భాస్కర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ. అన్వర్, పర్యావరణ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్, పందుల పాండరీ, పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

మిర్యాలగూడ అర్బన్ : రాజ్యాంగం ద్వారా బాలలకు కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని మునిసిఫ్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి అన్నారు. మండల న్యాయసేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వం ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాజ్యాంగం ద్వారా బాలలకు కల్పించబడ్డ బాలల హక్కులు, విధుల గురించి వివరించి వారు స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే చట్టపరంగా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. కుటుంబ, ఆర్థికసంబంధమైన సమస్యలను పరిష్కరించుకునేందుకు న్యాయసేవాసంస్థలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అడ్వకేట్లు లింగంపల్లి శ్రీనివాస్, ఎల్. అంజయ్య, డాక్టర్ సీహెచ్. మల్లిఖార్జున్, పరుశురాములు, శ్రీనివాస్, మెహరున్నీసా, భవనారుషి పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి: టీమాస్ ఫోరం

చిట్యాల: మండలంలోని వెలిమినేడులో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే న్యాయం చేయాలని టీమాస్ ఫోరం రాష్ట్ర నాయకులు కె. గోపాల్, ఎన్ఎస్ అర్జున్, అరుణ్ కుమార్‌లు కోరారు. శనివారం భూములు కోల్పోయిన రైతుల నుంచి సమాచారం సేకరించారు. రైతులకు తిరిగి భూములు ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, అర్రూరి శ్రీనివాస్, అర్రూరి శ్రీశైలం, కద్దూరి నర్సిరెడ్డి, సుర్యంటి మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

యమగండాల్లా విద్యుత్ తీగలు

● కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు ● భయపడుతున్న శాలిగౌరారం మండల ప్రజలు


తుడిమిడిలో చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు

శాలిగౌరారం: మండలంలోని పలు గ్రామాల్లోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నందున రైతులు రాకపోకలు చేయాలంటే నానా ఇబ్బంది పడుతున్నారు. కొన్నిప్రాంతాల్లో రోడ్లకు అడ్డంగా విద్యుత్ తీగలు వెళుతున్నందున పెద్ద వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ తీగలు బలహీనంగా ఉండడంతో గాలిదుమారం వచ్చినప్పుడు తీగలు తెగిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని తుడిమిడి, చిత్తలూరు, వంగమర్తి, శాలిగౌరారం, రామంజాపురం, మాదారం, ఊట్కూరు తదితర గ్రామాల్లో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. తీగలు వదులుగా ఉండటంతో గాలిదుమారం వచ్చిన సందర్భాల్లో తీగలు ఒకదానికొకటి అల్లుకుని మోటార్లు కాలిపోతున్నాయని రైతులు తెలిపారు. విద్యుత్ అధికారులు స్పందించి కిందుగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

తీగలను సరి చేయాలి



పొలాల్లో విద్యుత్ తీగలు లూజుగా ఉండటంతో ఒకదానికొకటి అల్లుకుని మోటర్లు కాలిపోతున్నాయి. విద్యుత్ అధికారులు స్పందించి లూజుగా ఉన్న తీగలను సరి చేయాలి.

● సకినాల నర్సయ్య, వంగమర్తి

కొత్తగూడెం పాఠశాల ప్రహరీకి నిధులు: ఎమ్మెల్యే


కొత్తగూడెం పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి: మండలంలోని బీవెల్లెల గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం సందర్శించారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసిస్తోన్న విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీడీవోలు గుర్రం సురేశ్, గోన రాఘవేంద్రరావు, చిరుమర్తి ధర్మయ్యలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు


రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

చిట్యాల: మండలంలోని వెలిమినేడులో టీఆర్ఎస్‌కు చెందిన గ్రామ ఉప సర్పంచ్ ఏనుగు మాధవి సుధాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు అంతటి స్వప్న సత్యయ్యలతో పాటు మరికొందరు శనివారం హైదరాబాద్‌లో కోమటిరెడ్డి బ్రదర్స్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంపల్లి వెంకట్‌రెడ్డి, బి. అంజిరెడ్డి, చీమల వీరేశంలు పాల్గొన్నారు.

కేతేపల్లి: కేతేపల్లి పట్టణంతో పాటు మండలంలోని ఇనుపాముల, బీమారం గ్రామాలకు చెందిన పలువురు ఆయా పార్టీలకు రాజీనామా చేసి ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ప్రసన్నరాజ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ముద్దం విజయ్, సిరికొండ శ్రవణ్, యాసారపు శివ, జంజిరాల నవీన్, పిట్టల నాగార్జున్, కొండ రమేష్, గుండ్లపల్లి ప్రవీణ్, అఫ్రాన్, తిరుమలేష్, సిరికొండ శివలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం


నకిరేకల్‌లో డాగురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐలు, ఫొటోగ్రాఫర్లు

నకిరేకల్: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ సెంటర్‌లో ఫోటోగ్రఫీ పితామహుడు లూయీస్ డాగురే చిత్రపటానికి నకిరేకల్, శాలిగౌరారం సీఐలు సుబ్బరామిరెడ్డి, విశ్వప్రసాద్‌లు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మనోహర్, అధ్యక్షుడు లింగయ్య, సోమ యాదగిరి, నరసింహ, అంజయ్యలు పాల్గొన్నారు.

నకిరేకల్ ఫోటో, వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన లూయిస్ డాగురే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్. వేణుమాధవ్, వి.సైదులు, కె. శ్రీను, దుర్గయ్య, అబ్రహం, సునీల్‌లు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: ఫొటోగ్రఫీ వృత్తిపై ఆధారపడినవారికి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం స్థానికంగా నిర్వహించారు. కార్యక్రమంలో యేళ్ల మల్లేశం, సురేశ్, కె. గిరి, కె.నర్సింహ్మ, వెంకట్‌రెడ్డి, బాషా, శ్రీనివాస్, తిరుమల్, కృష్ణ, రవిలు పాల్గొన్నారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని చెర్వుగట్టుకు చెందిన ఫొటోగ్రాఫర్ ఐ.నర్సింహ్మను జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ ప్రకాశ్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు సన్మానించారు.

చిట్యాల: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం చిట్యాలలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించే ఫోటో ట్రేడ్‌షో ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు ఏల భయన్న, ముప్పా సుఖేందర్ రెడ్డి, సీహెచ్ రవి, నల్ల నర్సిరెడ్డి, ఎం. యాదగిరి, ఏనుగు రవీందర్‌రెడ్డి, గంజి వేణు, డి. సైదులు, జె. శేఖర్‌లు పాల్గొన్నారు.

● శ్రీ కరుణ మహాలక్ష్మీదేవి గుడికి భూమిపూజ

నార్కట్‌పల్లి: మండలంలోని మాండ్ర గ్రామ శివారులో శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి వారి పాదాల వద్ద నిర్మించే శ్రీ కరుణ మహాలక్ష్మీ దేవి గుడి నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి, ఉపసర్పంచ్ శ్రీశైలం, అర్చకులు నర్సింహాచార్యులు, గ జానకిరామశర్మ, రవి, ఉపేందర్, సత్తయ్య, రాములు పాల్గొన్నారు

● స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

కట్టంగూరు: కట్టంగూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కట్టంగూరు, అయిటిపాముల, పామనగుండ్ల పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఎంపీపీ కొండా లింగస్వామి మాట్లాడుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.. ఈ సమావేశంలో ఎంఈవో వీరమల్ల రవీందర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పున్న రవీందర్, రాధికలు పాల్గొన్నారు.

● నిండుతున్న శాలిగౌరారం ప్రాజెక్ట్

శాలిగౌరారం: జిల్లాలో మధ్య తరహా ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగ శనివారం సాయంత్రం వరకు 20.5 అడుగులకు చేరింది. కురుస్తున్న వర్షాలకు మూసీనది పల్లివాడ ఆనకట్ట నుంచి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుతోంది. మండలంలోని రామంజాపురం, ఉప్పలంచ, కొత్తపల్లి చెరువులు అలుగు పోస్తున్నందున రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. .

● ఏఐఏ జిల్లా ఇన్‌చార్జుల నియామకం

శాలిగౌరారం: అంబేద్కర్ ఇండియన్ అసోసియేషన్ (ఏఐఏ) జిల్లాల ఇన్‌చార్జులను నియమించినట్లు ఆ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మేడి నర్సింహారావు తెలిపారు. నల్లగొండ, హైదరాబాద్, వరంగల్ జిల్లాలకు మూడి నర్సింహారావు, వరంగల్ రూరల్‌కు ఎస్కే సయ్యద్, ఆదిలాబాద్‌కు ఏర్పుల రాజేశ్వర్, సంగారెడ్డికి కోక లక్ష్మయ్య, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు చింతల పెద్దుల యాదవ్, మెదక్‌కు మాచర్ల గిరిప్రసాద్, నిజామాబాద్ ఇంద్రకంటి ఏసు దాస్, కరీంనగర్ కుంకుడుపాల రవీందర్‌ను నియమించినట్లు తెలిపారు.

● అంగన్‌వాడీల ఆరోగ్యలక్ష్మి విజయోత్సవ ర్యాలీ

నకిరేకల్: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం అమలు చేయడంపై కలెక్టర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ నకిరేకల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో అంగన్‌వాడీ టీచర్లకు ఆరోగ్యలక్ష్మిపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో రత్నమ్మ, సీనియర్ అసిస్టెంట్ పర్వేజ్ వసీం, సూపర్‌వైజర్లు అరుణశ్రీ, వెంకటరమణమ్మ, సాయిగీత, యాదమ్మ, మంజులత, సునీత, లీలాకుమారిలు పాల్గొన్నారు.

● 23న సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక సభ

నకిరేకల్: నల్లగొండలో ఈనెల 23న నిర్వహించే తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక సభను విజయవంతం చేయాలని మహిళా సంఘం జిల్లా నాయకురాలు కందాళ ప్రమీల, కేవీపీఎస్ జిల్లా నాయకుడు మర్రి వెంకటయ్య కోరారు. పట్టణంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ఆర్.వెంకట్, కె. అంజయ్య, సుధీర్‌రెడ్డి, పి.లింగయ్య, వై.తాజేశ్వర్, ఎస్.నర్సింహ, అమీర్‌పాష, కృష్ణమోహిని, ఎం.చంద్రయ్య, పి. ముత్తిరాములు పాల్గొన్నారు.

● టీఎల్ఎఫ్ మండల అధ్యక్షుడిగా నాగరాజు

నకిరేకల్: తెలంగాణ లెక్చరర్స్ ఫోరం నకిరేకల్ మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చకృ సైదులు అధ్యర్యంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా పూజర్ల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా గుడిపూరి కుశలవ, ప్రధాన కార్యదర్శిగా వెంకటాచారి, సంయుక్త కార్యదర్శిగా పి.అశోక్, కార్యదర్శిగా రవీంద్రాచారి, సమన్వయ కర్తగా మనోహర్, అధికార ప్రతినిధిగా టి.సైదులు ఎన్నికయ్యారు. సమావేశంలో బీష్మాచారి, రమేష్, నాగయ్యలు పాల్గొన్నారు.

● 'తపాల ఉద్యోగులను విస్మరిస్తున్న ప్రభుత్వం'

కట్టంగూరు: తపాలాశాఖలో పనిచేసే పోస్టల్ సిబ్బందిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజు విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం పోస్టల్ సిబ్బంది చేపట్టిన సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరిన సందర్భంగా దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డిపల్లి స్వామి, చెవుగోని నాగరాజు, కోమటి దశరథ, చిత్తలూరి నర్సింహ, మేడి విజయ్, పోస్టల్ సిబ్బంది వెంకటేశ్వర్లు, సురేందర్‌రెడ్డి, మొహినొద్దీన్, పాషా, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలో: దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - నేను రాజు నేనే మంత్రి
-వెంకటేశ్వర - జయ జానకి నాయక

చిట్యాల

సుజన - ఫిదా

సమర యోధులుగా గుర్తించాలి: రామరాజు


సమావేశంలో మాట్లాడుతున్న చక్రహరి రామరాజు

నకిరేకల్: తెలంగాణ 1969 ఉద్యమకారులను ప్రభుత్వం సమరయోధులుగా గుర్తించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్రహరి రామరాజు, మారం సంతోష్‌రెడ్డి కోరారు. పట్టణంలో శనివారం జరిగిన సంఘం జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడారు. పెన్షన్, ఉచిత వైద్యం, బస్సు, ఇల్లు సౌకర్యం కల్పించాలని, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు కంది సూర్యనారాయణచంద్రారెడ్డి, గజవెల్లి సత్యం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా లింగయ్య, కోశాధికారిగా వీరయ్య, ఉపాధ్యక్షులుగా సుజాత, ఖాసీం, బిక్షమయ్య, కార్యదర్శులుగా లక్ష్మీనర్సయ్య, జనార్ధన్, గురునాథం, గోపాల్‌రెడ్డి, అంజయ్య, మరో ఎనిమిది మందిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు.

పాలసంఘం మాజీ చైర్మన్ మృతి

నార్కట్‌పల్లి: మండలంలోని అక్కెనపల్లి మదిర గ్రామమైన బాజకుంట పాల ఉత్పత్తిదారుల సంఘం మాజీ చైర్మన్ వంగాల అరుణ (50) మృతి చెందారు. ఆమె మృతికి పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

వంగమర్తిలో ఇంటింటా టీకాలు

శాలిగౌరారం: మండలం వంగమర్తి గ్రామంలోని మిషన్ స్కూల్ మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) టీకాల శిబిరాన్ని శనివారం మిషన్ స్కూల్‌లో సర్పంచ్ సకినాల వరలక్ష్మి ప్రారంభించారు. విద్యార్థులందరూ టీకాలు వేయించుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్.సుధాకర్‌రెడ్డి, సకినాల నర్సయ్య, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



ఉత్తమచిత్రంగా ఎంపికైన ఫొటో

మిర్యాలగూడ టౌన్ : 178వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పట్టణ ఫొటోగ్రఫి అసోసియేషన్ ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పట్టణ అధ్యక్షుడు మర్రి ఎలియాస్ మాట్లా డుతూ ఒక్క ఫొటో కోటి భావాలకు ప్రతిరూపంగా నిలుస్తుందన్నారు. ఫొటోగ్రాఫర్లకు సంక్షేమనిధుల ద్వారా విరివిగా రుణాలు అందించి ప్రోత్సహించాల న్నారు. కార్యక్రమంలో సిరిమల్లె వెంకన్న, రఘునాథ్‌రెడ్డి, యూసుఫ్, గుంటి శ్రీనివాస్, శివ, మధు, మనోహర్, జెన్ని, వర్మ, నక్క శ్రీనివాస్, కలీం పాల్గొన్నారు.

త్రిపురారం: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పుర స్కరించుకుని మండల కేంద్రంలో శనివారం ఫొటోగ్రాఫ ర్‌లు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బచ్చలకూరి వెంకన్న, కాడబోయిన ఉపేందర్, కొండల్ అయోధ్య, మేడారపు మట్టయ్య, భగవాన్‌రెడ్డి, లక్ష్మణ్, హజరత్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: ప్రపంచ ఫొటోగ్రాఫర్‌ల దినోత్స వాన్ని సాగర్‌లో శనివారం ఫొటోగ్రా ఫర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్ రామదా సును సన్మానించారు. అనంతరం హిల్‌కాలనీలో అనాథ శరనాలయంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంచారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, కనకరాజు, సురేష్, మూర్తి, లక్ష్మణ్, శంకర్‌రావు, నర్సింహ, నరేందర్, శివశంకర్, రమేష్, స్వతంత్ర, శివనాగులు, ముత్యం, రమేష్, రమణ పాల్గొన్నారు.

నిడమనూరు: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో శనివారం ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానకంగా ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో కెమెరా పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి స్థానిక తమసీల్దార్ మందడి నాగార్జున్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వె య్యి మాటల్లో చెప్పలేని భావాన్ని ఒక్క ఫొటోతో తెలి యజేయవచ్చన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకు లు గోనె ఉపెందర్, కోమటి మధు, పున్నా శంకర్, తూ ము నాగేశ్వర్‌రావు, బొడ్డు వెంకట్, శ్రీరాముల తిరుమల్, సునిల్, ఉదయ్ రాజ్, వెంకన్న, పాల్గొన్నారు.



మిర్యాలగూడలో జెండా ఎగురవేస్తున్న ఫొటోగ్రాఫర్లు



పురస్కారం అందుకుంటున్న రవీంద్రచారి

హాలియా: ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం హాలి యాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్‌లు హాలియాలో ర్యాలీ నిర్వహించారు. అనం తరం మండల అధ్యక్షుడు చవ్వ వెంకట్‌రెడ్డి సెంటర్‌లో జెండా ఆవిష్కరించి ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూలక వెంకట్ రెడ్డి, గురు,సంజీవరెడ్డి, ఉపేందర్, కృష్ణ, వెంకట్, అస్లామ్, నాగరాజు, మల్లేష్, రవిందర్‌రెడ్డి, శివ, తిరుమలగిరి, పెద్దవూర, నిడమనూరు, అనుముల మండలాల ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.



హాలియాలో జెండా ఎగురవేస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఫొటోగ్రఫిలో అంతర్జాతీయ గుర్తింపు

మండల కేంద్రానికి చెందిన దేవోజి రవీంద్రచారికి ఫొటోగ్రఫిలో అంతర్జాతీయ పురస్కారం లభించింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసోషియోష న్ ఆఫ్ సిగ్మా ఫొటో ఆర్ట్ ఫొటోగ్రఫి ఆధ్వర్యంలో హైదారాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజి యంలో శనివారం జరిగిన సదస్సులో ఈ పురస్కారం అందుకున్నాడు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు వారి జీవన స్థితిగతులపై ఎన్నో భిన్నమైన ఫొటోలను ఆయన చిత్రికరిం చినందుకు గాను ఈ అవార్డు అందుకున్నాడు. పురస్కారం అందజేసిన వారిలో బీసీ కార్పోరేషన్ అధ్యక్షుడు రాములు, ఎఫ్ఐపీ ప్రధాన కార్యదర్శి బి.కె సిన్హా, అనిల్‌రిషాల్ సింగ్ చంద్రశేఖర్, జనార్ధ న్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఉత్తమచిత్రంగా ఎంపికైన ఫొటో

ఎంఆర్ టీకాలు తప్పక వేయించుకోవాలి



నాగార్జునసాగర్‌లో టీకాలు వేస్తున్న దృశ్యం

పెద్దవూర: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ఎంఆర్ టీకాలను ప్రతి ఒక్కరూ వేయించుకోవా లని పీఏసీఎస్ చైర్మన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాయినివాని కుంట గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేయు కార్యక్రమానికి హాజరైమాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

నాగార్జునసాగర్: ఎంఆర్ టీకాలపై తల్లిదండ్రులు వదంతుల నమ్మవద్దని సాగర్ ఆరోగ్యశాఖ అధికారి హరికృష్ణ అన్నారు. మూడో రోజు హిల్‌కాలనీలో సెంట్ జోసఫ్ పాఠశాలలో టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. తల్లి దండ్రులు ఎంఆర్ టీకాలు వేయడంతో పిల్లలకు జ్వరం, శరీరంపై దద్దుర్లు వస్తున్నాయని, కొందరు స్పృహ తప్పి పడిపోతున్నారని వదంతులు వస్తున్నాయని జిల్లాలో ఈ మూడు రోజుల్లో ఎలాంటి ఆటంకం ఎదురుకా కుండా టీకాల కార్యక్రమం సాఫీగా కొనసాగుతుందని అన్నారు. టీకాల కార్యక్రమాన్ని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేష న్ సభ్యుడు నాగరాజు, డిప్యూటీ డిఎంహెచ్‌వో కృష్ణకు మారి పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ భార్గవి, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, హెచ్‌వీ స్వర్ణకుమారి, ఏఎన్ ఎమ్‌లు విజయలక్ష్మి, గంగాభాయి, జ్యోతి, ప్రమీలా, ఆరోగ్య శాఖ సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్, చారి, శ్రీనివాస్, లింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, పాఠశాల కరెస్పాండెంట్ సిస్టర్ జోస్మిన్, క్లారా, అనురాధ పాల్గొన్నారు.



దామరచర్లలో టీకా వేస్తున్న దృశ్యం

అడవిదేవులపల్లి(దామరచర్ల) : మండలకేం ద్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు వ్యాక్సిన్‌లు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధి కారి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు వ్యాదుల భారీన పడకుండా ఉండేందుకు తల్లిదండ్రులు తప్ప కుండా వ్యాక్సిన్ వేయించాలన్నారు.

వెనకబడిన రెడ్డి సామాజిక వర్గాలను ప్రభుత్వం ఆదుకోవాలి

నాగార్జునసాగర్: రాష్ట్రంలో వెనకబడిన రెడ్డి సామాజిక వర్గాలను ప్రభుత్వం ఆదుకోవాలని రెడ్డి జనసేవా సంఘం అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం సాగర్ హిల్‌క లానీలో రెడ్డి సంక్షేమ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల 22వ తేదిన హైదరాబాద్‌లో జరిగే రెడ్డి సంక్షేమ భవన్ శంకుస్థాపన కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో వల్లపురెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, రాజశేఖ ర్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకోటమైసమ్మ హుండీ లెక్కింపు



ఆలయంలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

నిడమనూరు: మండల పరిధిలోని ఇండ్లకోట య్యగూడెం సమీపంలోని శ్రీకోటమైసమ్మ ఆల యంలో శనివారం హుండీ లెక్కింపు నిర్వహించారు. గత నెలలో అమ్మవారికి భక్తులు హుండీలో సమ ర్పించిన కానుకలను దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కింపు చేయగా రూ.1,40,998 లక్షల ఆదాయం సమకూరింది. నగ దుతో పాటు కొన్ని వెండి వస్తువులు కూడా భక్తులు హుండీలో సమర్పించారు. కార్యక్రమంలో ఎండో మెంట్ నల్లగొండ జూనియర్ అసిస్టెంట్ ఏడుకొం డలు, ఫౌండర్ ట్రస్టీ ఆంజనేయులు, ఈవో చిలుకూరి రంగారావు, ఏఎస్ఐ జయానందం, సర్పంచ్ కీసరి విజయారాంరెడ్డి, ఆలయ సిబ్బంది విఠలేశ్వర్, రాజు, రమణయ్య, యాదయ్య, శ్రీనివాస్, కోటయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. .

వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం

వేములపల్లి: మోడల్ స్కూల్ హాస్టల్‌లోని విద్యార్థులకు వస తుల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల హాస్టల్‌ను వారు పరిశీలించి మాట్లాడారు. హాస్టల్ పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా ఉండటంతో దోమల వ్యాప్తి అధికంగా ఉందన్నారు. తక్షణమే హాస్టల్ సిబ్బంది హాస్టల్ పరిసరాల్లోని పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు మురుగు నీరు నిలువలేకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాల కృష్ణ, సూరి, హరికృష్ణ, శివసాయి, రవి, సంతోష్ తదితరులున్నారు.

పార్కింగ్ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని పాతబస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్న కూరగాయల మార్కెట్ సమీపంలో కేటాయించిన పార్కింగ్ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు మునిసిపల్ కమిషనర్ సత్యబాబుకు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం బీజేపీ పట్టణ అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ కూరగాయల మార్కెట్, డబ్బాకొట్ల నిర్వహకులు చెత్తచెదారం వేయడంతో వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారని తెలిపారు. వాహనాలు నిలిపేందుకు వీలులేకుండా పోతుందన్నారు. ఈ విషయంపై మనిసిపాలిటీ అధి కారులు చర్యలు తీసుకొని పార్కింగ్‌కు కేటాయించిన స్థలంలో చెత్త వేయకుండా నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పట్టణ ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కమలాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చిలుకూరి శ్యామ్, సంతోష్, శ్రీనివాస్, సత్యనారాయణ, ఉమాశంకర్, సతీష్, శంకర్, శివశంకర్, కోటిరెడ్డి, నరేష్, అంజి తదితరులున్నారు.

పోలీస్ నిఘా పెంచాలి

మిర్యాలగూడ అర్బన్ : కళాశాలలు, వసతిగృహాల పరిసరాల్లో పోలీస్ నిఘా పెంచాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వ ర్యంలో శనివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయు లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలగిరి అంజి మాట్లాడుతూ కళాశాలలు విస్తరించి ఉన్న వీధులపై ఆకతాయిల సంచారం అధికమైందన్నారు. వసతి గృహాలు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో షీటీమ్స్, పోలీసుల పర్య వేక్షణ మరింతగా పెంపొందించాలని కోరినట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కిరణ్, వేణు, గణేష్, శ్రీకాంత్, సాయికు మార్, ప్రవీణ్, షోయబ్, శంకర్ తదితరులున్నారు.

అంగన్‌వాడీలకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు

మిర్యాలగూడ అర్బన్ : మతాశిశు సంరక్షణ, ఆరోగ్యలక్ష్మి కార్య క్రమాలపై అంగన్‌వాడీ టీచర్లకు వ్యాసరచన పోటీలను శనివారం సీడీపీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ పరీక్షలకు మిర్యాల గూడ అర్బన్ పరిధిలోని అంగన్‌వాడీలు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, అంగన్‌వాడీ కేంద్రాల విధులపై మరింతగా టీచర్లలో మరింతగా అవగాహన పెంచేందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. తక్కువ బరువున్న శిశువును నివారించుట, రక్తహీ నత గల గర్భిణులకు అందించాల్సిన పౌష్టికాహారం, శిశు, మాతృ మరణాల రేటును తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రమాదేవి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇవ్వాలి

నాగార్జునసాగర్: సాగర్‌లో నివసిస్తున్న బడుగు, బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ వారికి ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇవాలని శనివారం సాగర్ టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోములకు మహిళలు వినతి పత్రం అందించారు. వినతిపై నోములు సానుకూ లంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతానని చెప్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి, వల్లపు రెడ్డి, రాము, లక్ష్మణ్‌నాయక్, శేఖరాచారీ, శాంతకుమారి, కవిత, ఎల్లమ్మ, విజయలోక్ష్మ, అంజమ్మ, పార్వతమ్మ, నర్సమ్మ ఉన్నారు.

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతీమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - బంజారాహిల్స్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - పంజాగుట్ట	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX - బంజారాహిల్స్	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

నేడే చూడండి



పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 11.45AM, 11.00PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 11.00,4.55,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 11.00 PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 11.00,2.40,7.55
PVR ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.55,2.40,5.25,10.50
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 10.40,7.35
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 10.55,7.15
Cinemas బిగ్ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,4.40
Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 11.20,4.55,10.30
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 2.20, 7.15
Cinépolis మంత్రామాల్ ఎ/సి- అత్తాపూర్ 10.40,3.50,10.20
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00, 4.40
మీరజ్ శాలిని శివాని ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.15
ASIAN ఎంక్యూబ్ ఎ/సి- అత్తాపూర్ 11.00,4.50

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | శెట్టి మల్టీప్లెక్స్ ఎ/సి - గుల్బర్గా
ముక్తా ఎ2 ఎ/సి - గుల్బర్గా | మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గా

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ - కరీంనగర్
ఎస్2 - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - అమీర్‌పేట్ | Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి | Cine Planet ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
ASIAN శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఎ/సి - నిజామాబాద్

త్వరలో: వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

ప్రతిమ - కరీంనగర్ | దేవి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి



శ్రీమయూరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 6.15,9.15

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 నల్లగొండ
ఆదివారం 20 ఆగస్టు 2017

'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'

నల్లగొండ క్రైం : పోలీస్ సిబ్బంది చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫణికుమార్ అన్నారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్స్ వై.జయంతి ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరపూరితమైన అంశాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, న్యాయపరమైన అంశాలపై, కొత్త చట్టాలు, రిమాండ్లు, బెయిల్ తదితర వాటికి సంబంధించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కేసుల దర్యాప్తు సమయంలో సేకరించాల్సిన సాక్ష్యాలు, కొత్త చట్టాలు, సవరణల గురించి ఏర్పాటు చేసిన అవగాహనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ ఓఎస్డీ శ్రీనివాసరావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



యాదాద్రిలో భక్తుల సందడి

యాదాద్రి టౌన్: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం భక్తుల పూజల సందడి నెలకొంది. శ్రావణమాసం ముగుస్తుండడం, వారాంతం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి ఇష్టదేవుడిని దర్శించుకుని, మొక్కులు చెల్లించారు. పెద్ద సంఖ్యలో క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. ఆలయ మండపాలు యాత్రాజనుల సందడితో కోలాహలంగా మారాయి. శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో సుమారు 679మంది దంప తులు సత్యనారాయణస్వామి వ్రతపూజలు చేపట్టారు. సాయంత్రం బాలాలయంలో వెండి జోడు సేవోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

● స్వామికి ఘనంగా నిత్యోత్సవాలు...

స్వామికి శనివారం నిత్యోత్సవాలు ఘనంగా జరిగాయి. స్వయంభువులను వేకువజాముననే ఆరాధించి బాలాలయ కవచమూర్తులనుకొలిచారు. మండపంలో ఉత్సవమూర్తులను పాలతో అభిషేకించి కుంకుమ, తులసి దళాలతో అర్చనలు జరిపారు. నిత్యకల్యాణోత్సవాన్ని ఆగమ శాస్త్రరీతిలో చేపట్టారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు ఆశీర్వచనం చేశారు. సాయంత్రం బాలాలయంలో దర్బారు, వెండి జోడు సేవలు, స్వామి, అమవార్ల సహస్రనామార్చనలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరుడికి, ఉప ఆలయంలోని చరమూర్తుకు నిత్యపూజలు శైవ సంప్రదాయ పద్ధతిలో జరిగాయి.

● లక్ష్మీనృసింహుడి సేవలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్...

యాదాద్రీశుడిని శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. బాలాలయంలోని కవచమూర్తుల చెంత సువర్ణ పుష్పార్చన పూజలు చేపట్టారు. మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఆయనవెంట పర్యవేక్షకులు రాజన్‌బాబు, సిబ్బంది నర్సింగ్, సింహాచార్యులు, బీజేపీ సంఘటన కార్య దర్శి మంత్రి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్య క్షుడు వేముల అశోక్, రాష్ట్ర కార్యదర్శులు కాసం వెంకటేశ్వర్లు, చింతా సాంబమూర్తి, దొంతిరి శ్రీధర్‌రెడ్డి, జిల్లా శ్యాంప్రసాద్‌రావు, జిల్లా నాయకులు రాఘ్యూవుల నరేందర్, రచ్చ శ్రీనివాస్, లెంకల పెల్లి శ్రీనివాస్, భువనగిరి శ్యామ్ ఉన్నారు. కాగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి 18లక్షల175 రూపాయల ఆదాయం సమకూరింది.





చిన్నజీయర్‌స్వామిని కలిసిన ఈవో, అర్చక బృందం

త్రిదండి చినజీయర్‌ను కలిసిన అర్చకులు, అధికారుల బృందం

యాదాద్రి,ఆంధ్రజ్యోతి : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అధికారులు, అర్చక బృందం శనివారం హైదరాబాద్ నగర శివారులో త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజల చినజీ యర్‌స్వామిని కలిశారు. చతుర్మాస దీక్షలో ఉన్న చినజీయర్‌స్వామిని సెప్టెంబర్9తో దీక్షలు ముగి సిన తర్వాత యాదాద్రి ఆలయాన్ని సందర్శించి, ఆలయ పునర్నిర్మాణ, విస్తరణ పనులు పరిశీలించా లని ఆహ్వానించారు. దీక్ష అనంతరం బద్రీనాథ్ యాత్రలకు వెళ్తున్నందున ఆ తర్వాత యాదాద్రిని సందర్శించడానికి అంగీకరించినట్టుగా తెలిసింది. ఈ సందర్భంగా జీయర్ స్వామికి యాదాద్రి పవి త్రోత్సవాల పవిత్రలను అందజే శారు. జీయర్ స్వామిని కలిసిన వారిలో ఆలయ ఈవో ఎన్.గీతారెడ్డి, ఏఈవో దోర్బల భాస్కర్‌శర్మ, ఆలయ స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ఆలయ అర్చకులు బట్టార్ సురేంద్రాచార్యులు ఉన్నారు.

విఘ్నేశ్వరుడికి 75 అడుగుల కండువా

నల్లగొండ కల్చరల్ : భక్తిభావం ఉండి దైవ సంకల్పం ఉంటే చేపట్టిన ఎంతటి పనైనా సులువుగా సాగుతుంది. నిష్టతో చేసే పనికి దైవానుగ్రహం కూడా తోడుంటుంది. అలాంటి భక్తిభావం, నిష్టతో పది మంది చేనేత కార్మికులు 25 రోజుల పాటు ఖైరాతాబాద్‌లోని గణనాథునికి 75 అడుగుల కళాత్మకమైన కండువాను రూపొందిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పద్మానగర్‌కాలనీకి చెందిన పవర్‌లూమ్ పరిశ్రమలో 75అడుగుల కండువా అంచున వేల శివలింగాలు, శివుని త్రిశూలం, కలషాలు వంటి ప్రతిమలతో కళాత్మాకంగా తయారు చేస్తున్నారు. ప్రతిసారి కండువాలో కొత్తదనం కనిపించే విధంగా హస్తకళ నైపుణ్యాన్ని చాటుతున్నారు. పద్మానగర్‌కు చెందిన కర్నాటి యాదగిరి, లింగయ్య, మిర్యాల వెంకటేశంల ఆధ్వర్యంలో కర్నాటి యాదగిరి పవర్‌లూమ్ పరిశ్రమలో గణనాథుని భారీ కండువా రూపుదిద్దుకుంటుంది. స్వామి వారి ఆశీస్సులతో కండువా కళానైపుణ్యంతో రూపుదిద్దుకుంటుంది. ఖైరాతాబాద్ గణనాథుని కరుణ కటాక్షంతో గత సంవత్సరాలుగా గణేషునికి భారీ కండువాను తయారు చేసి స్వామి వారికి సమర్పిస్తున్నారు. పూర్తయిన వెంటనే పట్టణంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనంలో ఖైరాతాబాద్‌కు తీసుకెళ్లి గణనాథుడికి సమర్పించనున్నారు. ఈ కండువాను మంత్రి కేటీఆర్ చేత స్వామి వారికి సమర్పింపజేయాలనే సంకల్పంతో ఉన్నారు. కండువా డిజైనర్‌గా మిర్యాల గణేష్, 9 మంది కార్మికులు భక్తిశ్రద్ధలతో నిష్టతో పనిలో నిమగ్నమయ్యారు. స్వామివారు అవకాశం కల్పించేంత వరకు భారీ కండువాను సమర్పిస్తామని నిర్వాహకులు కర్నాటి యాదగిరి తెలిపారు.



జిల్లాలో 1,12,956మందికి ఎంఆర్ టీకా

నల్లగొండ అర్బన్ : బాల బాలికల ఆరోగ్య సంరక్షణకోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఆర్ టీకా కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుంది. నిర్దేశించిన నియమావళి ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది టీకా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. మొదటిరోజు గురువారం 37,460మంది టీకా వేశారు. రెండోరోజు 42,003 మందికి వేశారు. మూడోరోజు శనివారం 33,493మందికి టీకావేశారు. మూడు రోజుల్లో మొత్తం లక్షా 12వేల 956మందికి ఎంఆర్ టీకా వేశారు. నేడు ఆదివారం కావడంతో టీకా కార్యక్రమానికి సెలవు. సోమవారం యథావిధిగా కొనసాగుతుంది. మొదటి విడతగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో టీకా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ భానుప్రసాద్‌నాయక్, యునిసెఫ్ ప్రతినిధులు సంతోష్ సాహు, సంజీవ్‌పాండేలు జిల్లాలో టీకా నిర్వహణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ప్రతి రోజూ టీకా వేసే పాఠశాలలను సందర్శిస్తున్నారు. సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. ఎంఆర్ టీకా నిస్సందేహంగా వేయించుకోవాలని విద్యార్థులకు సూచిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థులందరికీ ఎంఆర్ టీకా వేయించేలా చూడాలని డీఎంహెచ్‌వో భానుప్రసాద్‌నాయక్ తెలిపారు.

ఎన్ఎస్ఎస్ సేవలను విస్తృతపర్చాలి

● ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్



నల్లగొండ విద్య : జాతీయ సేవా పథకం ద్వారా సేవలను మరింత విస్తృతపర్చాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. ఎంజీయూలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మాదిరిగానే స్వచ్ఛ ఫక్వాడా కార్యక్రమాన్ని శనివారం వీసీ ప్రారంభించి మాట్లాడారు. వాలంటీర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. వాలంటీర్లు, ప్రోగ్రామ్ అధికారులు వారానికి రెండు గంటల చొప్పున స్వచ్ఛందంగా పనిచేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దోమల రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈ నెల 23వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, వాలంటీర్లు, పీవోలు నాగేందర్‌రెడ్డి, వెంకటేశం, జాన్‌పాల్, జయప్రకాష్‌నారాయణ, నవీన్‌రావు, రమేష్, దేవమణి, డాక్టర్ నరసింగరావు పాల్గొన్నారు.

ఎంజీయూలో భూమి పూజ

అన్నెపర్తిలోని ఎంజీయూ ప్రధాన క్యాంపస్‌లో పరీక్షల విభాగానికి సంబంధించిన భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజీయూ వీసీ అల్తాఫ్‌హుసేన్ మాట్లాడుతూ రూ.6.4 కోట్ల వ్యయంతో నూతన పరీక్షల భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆకుల రవి, శివరాం, జ్యోతి, నాగయ్య, రాజగోపాల్, రేఖ, సునీత, అజీజ్‌పాషా, పాపయ్య, అంజిరెడ్డి, హరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగపూర్వక బోధనను అందించాలి

డీఈవో చంద్రమోహన్

నల్లగొండ విద్య : ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రయోగపూర్వక బోధనను అందించాలని డీఈవో చంద్రమోహన్ అన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సివిక్స్ టీచర్స్, విజ్ఞాన భారతి, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నేషనల్ అన్వేషిక ఎక్స్‌పెరిమెంటల్ స్కిల్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సివిక్స్‌లో ఎక్స్‌పెరిమెంటల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భౌతిక శాస్త్రంలో ఇలాంటి స్కిల్ టెస్ట్‌లు నిర్వహించటం అభినందనీయమన్నారు. జిల్లా సైన్స్ అధికారి లక్ష్మిపతి మాట్లాడుతూ విద్యార్థుల సైన్స్ అభివృద్ధికి అనేక సైన్స్ కార్యక్రమాలున్నాయని, వాటన్నింటినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పరీక్షకు సుమారు 300మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో కన్వీనర్ బుర్రి గోపాల్‌రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.